ఆంధ్రపత్రిక
చందా వివరములు: దినపత్రిక
(ఆదివారం సంచికతో సహా)

	రూ. అ. పై.		రూ. అ. పై.
సంవత్సర చందా	28 00	3 మాసముల చందా	7 00
6 మాసముల చందా	14 00	నెల చందా పోస్టుద్వారా	2 50

నెలచందా ఆఫీసునకుగాని ఏజంటునకుగాని లోకలుగా 2 40
విడివిడి పొడాదినాల్లో 0.07 అ. పై ఆదివారం దినపత్రిక 0 18
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

Regd. No. M 1118

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 46 సంచిక 262

సోమవారం 21-12-1959 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

LIFCO'S
GOOD ENGLISH
How To MASTER IT
★ మూడవ ముద్రణ
★ 112 పుటలు
★ వెల రు. 1-25
★ పోస్టుద్వారా రు. 2-00

LIFCO, Madras-17; M. Damodaram Co. Appab Bldgs., Madras-1; and Higginbothams, Rly. Stalls

భారత-చైనా సరిహద్దు వివాదం: నెహ్రూకు సోవియట్ ప్రధాని లేఖ

రెండు మిత్రరాజ్యాలు శాంతంగా సమాధానపడాలని రష్యా ఆకాంక్ష

క్రుశ్చేవ్ సంకటపరిస్థితిపై అమెరికా బ్రిటిష్ వర్గాల వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, డిశంబరు 20: చైనా - భారతసరిహద్దు వివాదం, శాంతియుతంగా పరిష్కారంకావాలని పూర్వం నుంచి చేస్తున్న అభ్యర్థనలను పునరుద్ఘాటనచేస్తూ సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఈమధ్యనే భారతప్రధాని శ్రీ నెహ్రూకు వ్యక్తిగతంగా లేఖ వ్రాశారు. శ్రీ నెహ్రూ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

భారత్‌తో చైనా వివాదం
రష్యా చిరాకు ఆందోళన

జినీవా, డిసెంబరు 19: భారతదేశంతో కమ్యూనిస్టు చైనా తెచ్చిన సరిహద్దు వివాదం సోవియట్ రష్యాకు ఆందోళన చిరాకు కలిగిస్తున్నదని పేరు చెప్పని రష్యా దౌత్య ప్రతినిధి ఒకరు చెప్పారనే వార్త వచ్చింది. అయితే దీని పంథా తమకు తెలియదని స్విట్జర్లాండ్‌లోని రష్యా దౌత్య ప్రతినిధి ఒకరు చేరు చెప్పారు.

సోవియట్ దౌత్యప్రతినిధి ఒకరు అమెరికా విలేకరులను విందుకు ఆహ్వానించారు. ఆ విందు అనంతరం ఈ వార్త బయటికి పొక్కింది.

టిటోట్ లోను, భారత సరిహద్దులోను ఈ మధ్యను కమ్యూనిస్టుచైనా తెచ్చిన చర్యలవల్ల తూర్పు పశ్చిమ దేశాలమధ్య ఉద్రిక్తత పెరగడనే ఆశాభావం రష్యాకు కలదని, పశ్చిమ రాజ్యాలతో ఈ మధ్యను మెరుగుపడిన తన సంబంధాలను కొనసాగించాలనే భావం రష్యాకు కలదని ఈ విందులో ఆ రష్యా దౌత్య ప్రతినిధి అన్నట్టు పత్రికలు ప్రకటించాయి.

భారత సరిహద్దులో చైనా చర్యలు కత్తిమీద సాములాంటివనే విషయం ఉద్ఘాటించడానికి ఇలాలేని "ఎప్పుడైనా అది అవసరం కాగలదని" కూడా ఆ రష్యా దౌత్య ప్రతినిధి అన్నాడట.

న్యూఢిల్లీ, డిశంబరు 20: చైనా - భారతసరిహద్దు వివాదం, శాంతియుతంగా పరిష్కారంకావాలని పూర్వం నుంచి చేస్తున్న అభ్యర్థనలను పునరుద్ఘాటనచేస్తూ సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఈమధ్యనే భారతప్రధాని శ్రీ నెహ్రూకు వ్యక్తిగతంగా లేఖ వ్రాశారు. శ్రీ నెహ్రూ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ పిట్టంబాగు, ఫిల్మ్‌తీసిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని శ్రీ నెహ్రూ చెప్పారు. శుక్రవారాత్రి ప్రసారంచ బడనున్న ఈ ఫిల్మ్ ఇంటర్వ్యూలోని కొన్ని భాగాలను మూడుగా పేడిప్పట వెల్లడించారు.

చైనా భారత సరిహద్దు వివాదాన్ని గురించి సోవియట్ అధికార వార్తా సంస్థ చేసిన ప్రకటనలు వగైరాలు కాక, రష్యా నాయకులను గురించి వ్యక్తిగతమైన లేఖలు ఏమైనా వచ్చాయా? అన్న ప్రశ్నకు శ్రీ నెహ్రూ ఇలా సమాధానం చెప్పారు:

"ప్రత్యేకంగాను, లేదా పరోక్షంగాను ఇందుకు సంబంధించిన అంశాలపై మాకు రెండురకాల ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. అందులో ఒకటి ఈ అంశానికి ఎంతమాత్రం సంబంధం లేనిది అయినా మా అభివృద్ధిని, మైత్రిని తమెంతగానో వాంఛిస్తున్న సూచనలు, ఈ సరిహద్దు వివాదానికి చెందిన పూర్వభాగాన వున్నాయి. ఇక ఆయన బహిరంగంగా చెప్పినట్లుగానే, వ్యక్తిగతంగా పంపిన లేఖలలో కూడా ఇది పరిష్కారం కావాలని ఆయన కోరుతున్నట్లు; తనకు మిత్రులుగావున్న రెండూ దేశాలమధ్య ఇది పరిష్కారం కావాలని ఆయన వాంఛిస్తున్నట్లూ వ్రాస్తున్నారు. అలా ఆవిషయాలను ఆయన పునఃస్థిరీకరణం చేశారు."

'ఆయన' అంటే ఎవ్వరో శ్రీ నెహ్రూ స్పష్టంగా చెప్పలేదు. శ్రీ ఖ్రుశ్చేవ్‌నే అనుకుంటే, రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌నే మనస్సులో వుంచుకొని "ఆయన" అన్నారని పరిశీలకులు భావిస్తున్నారు.

చరిత్రాత్మకమైన వ్యూహం

న్యూయార్క్, డిసెంబరు 20: సోవియట్ యూనియన్ గతశుక్రవారంనాడు జినీవాలో సాదృశంలేని, బహుళ చరిత్రాత్మకమైన వ్యూహం పన్నిందని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక నేడు సంపాదకీయం వ్రాసింది.

చైనా ప్రధానికి వ్రాసిన కొత్త లేఖలోని అంశాలను పెకింగ్ రేడియో ప్రసారం చేసిన వెంటనే జినీవాలోని ఒక సోవియట్ దౌత్య ప్రతినిధి, అక్కడవున్న పత్రికా వార్తాలను ఇష్టాగోష్టి చర్చలకుగాను సమావేశపరచి, చైనా ప్రధాని లేఖతో తన ప్రభుత్వం ఏకీభవించడం లేదనేది స్పష్టంగా చెప్పారు. భారతీయ వ్యవహారంలో రష్యా అందోళనను, చికాకును పూర్వంకంటే గట్టిగా వెల్లడించారు. దీనిమీద న్యూయార్క్ టైమ్స్ పత్రిక సంపాదకీయ వ్యాఖ్య ఇలా వుంది:—

"సోవియట్ దౌత్య ప్రతినిధి ప్రయత్నపూర్వకంగా చెప్పిన ఈ విషయాన్ని సోవియట్ ప్రభుత్వం బహిరంగంగా, అధికారపూర్వకంగా వెల్లడించినప్పుడు, సరిహద్దు వివాదంలో భారతదేశాన్ని రష్యా సమర్థిస్తున్నదనే అంశాన్ని ప్రపంచ ప్రజలు అనందంతో గుర్తించగలరు. చైనా ప్రధాని వ్రాసిన కొత్త లేఖలోని అంశాలను పరిశీలించినప్పుడు, ఇదివరకెన్నడూ లేని ఇలాంటి ప్రయత్నాన్ని రష్యా ఎందుకు చేసింది త్వరగా అర్థం కాకపోయినా, గత వారంలో నే ఇండోనేసియాకు, అక్కడవున్న చైనా పౌరుల భవితవ్యంపై కమ్యూనిస్టు ప్రభుత్వం వ్రాసిన లేఖలోని నిందాపూరితమైన ధోరణితో పోల్చి చూసినప్పుడు, భారత ప్రధానికి వ్రాసిన లేఖలోని భావమేత్తిగాను, సగౌరవంగాను కనిపించవచ్చు నేమోగాని, వివాదాన్ని పరిష్కరించడానికి తగిన ఆధారం ఏమీలేదని సూచిస్తూ మేజిస్ట్రేట్ ఆ మెను విడుదలచేశారు. శీతాకాలంరాత్రి చలిబాధలేకుండా ఆ దుప్పటి ఆమెకు తిరిగి ఇవ్వమని ఆయన పోలీసులను ఆదేశించారు.

మహాబూబ్ బేగం ఆ దుప్పటి తీసుకొని, కోర్టుగదిలోనుంచి బయటికివెళ్ళి, తనకు ఆదుప్పటి పంకటం తుచ్చివదంటూ దానిని విసిరి పారవేసినది.

వెంటనే ఈ సంగతి మేజిస్ట్రేటుకు తెలియపరిచారు. ఆయన మహాబూబ్ బేగంనురప్పించి, స్వంతి ఆపిగా దానిని పరిగణించమని ఆమెను కోరి అంగీకరింపజేశారు.

ఆమె వెంటనే దానిని చుట్టబెట్టుకొన్నది. మేజిస్ట్రేటు మాత్రమే ఉపయోగించే మెట్లమీద నుంచి సగౌరవంగా వ్యాయుస్థానం వున్నాయి.

ఆయన బహిరంగంగా చెప్పినట్లుగానే, వ్యక్తిగతంగా పంపిన లేఖలలో కూడా ఇది పరిష్కారం కావాలని ఆయన కోరుతున్నట్లు; తనకు మిత్రులుగావున్న రెండూ దేశాలమధ్య ఇది పరిష్కారం కావాలని ఆయన వాంఛిస్తున్నట్లూ వ్రాస్తున్నారు. అలా ఆవిషయాలను ఆయన పునఃస్థిరీకరణం చేశారు."

'ఆయన' అంటే ఎవ్వరో శ్రీ నెహ్రూ స్పష్టంగా చెప్పలేదు. శ్రీ ఖ్రుశ్చేవ్‌నే, రష్యా ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌నే మనస్సులో వుంచుకొని "ఆయన" అన్నారని పరిశీలకులు భావిస్తున్నారు.

చరిత్రాత్మకమైన వ్యూహం

న్యూయార్క్, డిసెంబరు 20: సోవియట్ యూనియన్ గతశుక్రవారంనాడు జినీవాలో సాదృశంలేని, బహుళ చరిత్రాత్మకమైన వ్యూహం పన్నిందని "న్యూయార్క్ టైమ్స్" పత్రిక నేడు సంపాదకీయం వ్రాసింది.

చైనా ప్రధానికి వ్రాసిన కొత్త లేఖలోని అంశాలను పెకింగ్ రేడియో ప్రసారం చేసిన వెంటనే జినీవాలోని ఒక సోవియట్ దౌత్య ప్రతినిధి, అక్కడవున్న పత్రికా వార్తాలను ఇష్టాగోష్టి చర్చలకుగాను సమావేశపరచి, చైనా ప్రధాని లేఖతో తన ప్రభుత్వం ఏకీభవించడం లేదనేది స్పష్టంగా చెప్పారు. భారతీయ వ్యవహారంలో రష్యా ఆందోళనను, చికాకును పూర్వంకంటే గట్టిగా వెల్లడించారు. దీనిమీద న్యూయార్క్ టైమ్స్ పత్రిక సంపాదకీయ వ్యాఖ్య ఇలా వుంది:—

"సోవియట్ దౌత్య ప్రతినిధి ప్రయత్నపూర్వకంగా చెప్పిన ఈ విషయాన్ని సోవియట్ ప్రభుత్వం బహిరంగంగా, అధికారపూర్వకంగా వెల్లడించినప్పుడు, సరిహద్దు వివాదంలో భారతదేశాన్ని రష్యా సమర్థిస్తున్నదనే అంశాన్ని ప్రపంచ ప్రజలు అనందంతో గుర్తించగలరు. చైనా ప్రధాని వ్రాసిన కొత్త లేఖలోని అంశాలను పరిశీలించినప్పుడు, ఇదివరకెన్నడూ లేని ఇలాంటి ప్రయత్నాన్ని రష్యా ఎందుకు చేసింది త్వరగా అర్థం కాకపోయినా, గత వారంలో నే ఇండోనేసియాకు, అక్కడవున్న చైనా పౌరుల భవితవ్యంపై కమ్యూనిస్టు ప్రభుత్వం వ్రాసిన లేఖలోని నిందాపూరితమైన ధోరణితో పోల్చి చూసినప్పుడు, భారత ప్రధానికి వ్రాసిన లేఖలోని భావమేత్తిగాను, సగౌరవంగాను కనిపించవచ్చు నేమోగాని, వివాదాన్ని

(4 వ పేజీ చూడుము)

బిచ్చుకత్తెకు సంకటంతెచ్చిన పాతదుప్పటికథ

కలకత్తా, డిసెంబరు 19: భిక్షుకురాలికి సంకటం తెచ్చిన పాతదుప్పటి కథ ఇది.

మహాబూబ్ బేగం బిచ్చుకత్తెవయసు 80 సంవత్సరాలు. దొంగిలించిన బాపతు, దుప్పటిఆమెవద్దఉన్నదని పోలీసులు ఆరోపించారు. ఆ పాత దుప్పటితో పాటు ఆమెను ఛీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ శ్రీవిజయేంద్ర ముఖర్జీ న్యాయస్థానంలో నిన్న హాజరుపరిశారు.

ఆమెను గురువారం అపరాహ్నం రాజభవనపు సమీపంగా అరెస్టు చేశారు. ఆదుప్పటి పైన్యాయికి చెందినదట. పోలీసుల పరీక్ష ఫలితంగా ఆమె బిచ్చమెత్తుకొని జీవిస్తున్నదని, మతిలేనిదని, అయితే ఒక రెకరిని కొట్టి తిట్టేరకం కాదని తేలినదట.

ఆమెను కోర్టులో హాజరుపరిచి నప్పుడు చింకిపాతి చుట్టబెటుకొని ఉన్నది. నిర్బంధంలో ఉంచడానికి తత్త్వచేయమని పోలీసులు కోరి విడిచివెళ్ళినవారు.

కాశ్మీర్ వివాదం తేలిన పిమ్మటే ఉమ్మడి రక్షణ

పాక్ అధ్యక్షుని స్పష్టీకరణ

లండన్, డిసెంబరు 20: కాశ్మీర్ వివాదం పరిష్కారమయ్యేవరకు భారతదేశంతో సైనికమైన ఒడంబడికనుగురించి ఆలోచించడం జరగదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రకటించారు. భారత సైనిక బలాలలో నూటికి 85 వంతులు ఈనాడు పాకిస్తాన్ మీదికి మోహరించి వున్నాయని కూడా ఆయన అన్నారు.

బ్రిటిష్ వామపక్షాలకు చెందిన ఆదివారం వార్తాపత్రిక "రేనాల్డ్స్ న్యూస్" విలేకరితో మాట్లాడుతూ పాకిస్తాన్ అధ్యక్షుడు ఇంకా ఇలా చెప్పారు:—

"భారత సైన్యాలను కూడు వ్యతిరేకంగా బలపరచి వుంచారు. వానిని మేము జాగ్రత్తగా కనిపెటి వుండాలి, శ్రీ నెహ్రూ ఎన్నిసార్లు అయినా చెప్పవచ్చు. వానిని వెంటనే కాశ్మీరుకు పంపించిన వాస్తవికతను మేం విస్మరించలేము. ఆయన సహేతుకంగా వ్యవహరించాలి. ఆయన దేశ శ్రేయస్సు దానిని కోరుతున్నది."

"కాశ్మీర్ వ్యవహారం మాకు జీవన్మరణ సమస్య. మా భవిష్యత్తుకు అది కీలకం: పంజాబు కాల్వల పరిష్కారంకింద, మూడు పశ్చిమ నదులను మూత్రమే మేము వినియోగించు కొనవలసి వుండడమే దీనికి కారణం. నదీ జలాలలో ప్రతిబొట్టును సద్వినియోగం చేసుకున్నప్పుడు మూత్రమే పాకిస్తాన్‌కు అభివృద్ధి అనేది వుంటుంది. కాశ్మీర్‌లోని కొండ ప్రాంతాల ద్వారానే ఇందుకు తగిన అవకాశాలు మాకు వున్నాయి."

కాశ్మీర్ సమస్యపట్ల శ్రీ నెహ్రూ వైఖరిలో మార్పు వున్నప్పటికీ, కమ్యూనిస్టుచైనాను ఎదుర్కొనగల శక్తి భారతదేశానికి మరింతగా పెరగగలదని కూడా పాకిస్తాన్ అధ్యక్షుడు చెప్పినట్టు ఈ పత్రిక ప్రకటించింది.

భారత్‌లో సైనికపాలన

ఉమ్మడి రక్షణ ఎర్పాట్లు అంటే భారత, పాకిస్తాన్ మధ్య వున్న సమస్యల పరిష్కారమనే అర్థంలో తాను మాట్లాడుతున్నట్లుగా శ్రీ అయూబ్ ఖాన్ "రేనాల్డ్స్ న్యూస్" పత్రిక విలేకరికి చెబుతూ ఇలా అన్నారు:

"ఉమ్మడి రక్షణవల్ల, తన సాయుధ బలాల సన్నిధిని అవసరమైనప్పుడు ఇతరత్రా ఉపయోగించుకొనడానికి వీలుంటుందని భారతదేశం గుర్తించాలి. భారతదేశానికి వున్న ఇలాంటి వీలు మాకూ అప్పుడు వుంటుంది."

రష్యా, చైనాలలో దేనివల్ల హెచ్చు బెదర వుంటుందనే ప్రశ్నకు సమాధానం చెప్పడానికి శ్రీ అయూబ్ ఖాన్ నిరాకరించారు.

పాకిస్తాన్‌లో పలే నే భారతదేశంలో ఈడా సైనికపాలన తప్పనిసరి కాగలదా? అంటే, అవును అనే నమ్మకంలో కూడా శ్రీ అయూబ్ ఖాన్ వున్నారు. ఈ పత్రిక విలేకరి చెబుతున్న ప్రకారము ఆయన నమ్మకాలు ఇవి:—

"నేను గదులుకున్న చారిత్రక సంఘటనలను బట్టి చూడగా, ఆసియాలోను ఆఫ్రికాలోనుకూడా కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో బలమైన సైన్యాలు, పటిష్టమైన సివిల్ ఉద్యోగ బృందాలు లోపించినప్పుడు చిరకాలం గందరగోళంలో పడివుండక తప్పదన్పిస్తున్నది. భారతదేశంలో కంటే పాకిస్తాన్‌లో ముందుగా సైనికపాలన రావడానికి కారణం. ముస్లింలీగు విచ్ఛిన్నం కాగానే, పెక్కు చిల్లర పార్టీలు ఉద్భవించడంవల్ల పటిష్టమయిన ప్రభుత్వం నెలకొల్పే అవకాశం లోపించడమే. ఇందులో పటిష్టమైన ప్రభుత్వం అంటే, నియంతృత్వమనే అర్థంలో నేను మాట్లాడడం లేదని మీరు గ్రహించాలి."

శ్రీ ఎ. ఎన్ ఘోస్లా

న్యూఢిల్లీ, డిసెంబరు 19: కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంస్థలో మాజీ అధ్యక్షుడు శ్రీ ఎ. ఎన్. ఘోస్లాను ప్రణాళికా సంఘంలో సభ్యుడుగా నియమించారు.

ఆంధ్ర మద్రాసులు కలసి కృషి చేస్తేనే అభివృద్ధి సాధ్యం

నాలి పౌరసన్మానసభలో కామరాజ్ విజ్ఞప్తి

సంజీవరెడ్డి దక్షత: మద్రాసు ముఖ్యమంత్రి ప్రశంస

తెనాలి, డిసెంబరు 20: "ఆంధ్ర మద్రాసు రాష్ట్రములు వికమత్యముతోను, సహకారముతోను వుండకపోతే అభివృద్ధిని సాధించలేమని శ్రీ నీలం సంజీవరెడ్డి మాదిరిగనే కొత్త ముఖ్యమంత్రికూడా ఉభయరాష్ట్రాల సఖ్యతకు కృషి చేయగలరని ఆశిస్తున్నామని" తెనాలి పౌరసన్మానమునకు సమాధానము ఇస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ అన్నారు.

శ్రీ నాడారు, శ్రీ సంజీవరెడ్డి ఇవాళ ఉదయం మెయిలులో మద్రాసునుంచి ఇక్కడికి వచ్చారు. స్టేషన్‌లో పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రావు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పేడూరు వాగేశ్వరరావు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పేనిగళ్ళ సత్యనారాయణ, కాసన. భ్యుడు శ్రీ మంతెన వెంకట్రాజు పట్టణ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ పి. చెంచయ్య, కార్యదర్శి, ఎస్. శంకరరావు, జిల్లా కలెక్టరు శ్రీ కాలీం డిప్యూటీ కలెక్టరు శ్రీ మీనన్, డి. ఎస్. పి. శ్రీ పున్నయ్య, మునిసిపలు కమిషనర్ శ్రీ పి. రామమూర్తి ప్రభృతులు ముఖ్యమంత్రులు ఇద్దరికీ స్వాగతం చెప్పారు. విరిగౌరవార్థం 12 సార్లు ఫిరంగి పేల్చారు. స్టేషనునుంచి ముఖ్యమంత్రులిద్దరు రహదారి బంగళాకు వెళ్ళారు. దారిపొడుగునా ప్రజలు బారులు తీరి నిలబడి స్వాగతము చెప్పారు. గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాదు నుంచి స్థానిక స్వపరిపాలనాశాఖ మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కూడా వచ్చారు.

ఉదయం 8-30 గంటలకు శ్రీ కామరాజనాడార్ గారికి మునిసిపల్ బాగక్కళా మందిరములో పౌర సన్మానం జరిగింది. పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రావయ్య పౌరసన్మానపత్రము సమర్పించి శ్రీ సంజీవరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించవలసిందిగా కోరారు.

అనంతరం తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ కామరాజ నాడార్ ఇలా చెప్పారు: "ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలు వేరుగా వున్నా ఈ తిరుమలో వానిని విడదీయటం ఎవరికీ సాధ్యముకాదు. భావితరాలవారు కూడా ఈ సంబంధాన్ని కొనసాగించగలరని ఆశిస్తున్నాను. మనమంతా ఒక్కటిగా వుంటే తప్పకుండుకు రాలేము. శ్రీ సంజీవరెడ్డి గారి చిత్రపటాన్ని ఆవిష్కరించటం నాకు చాలా సంతోషముగావుంది. స్వాతంత్ర్య పోరాటములోను, రాజ్యపాలనలోను శ్రీ సంజీవరెడ్డి ప్రముఖ పాత్రవహించారు. వారి హయాములో మద్రాసు ఆంధ్రరాష్ట్రములమధ్య స్నేహితము పెరిగింది. శ్రీ సంజీవరెడ్డి జాతీయ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైనందున దేశములో వివిధరాష్ట్రాలమధ్య సఖ్యత పెంపొందగలదని నా విశ్వాసము. శ్రీ సంజీవరెడ్డిగారికి ముఖ్యమంత్రి పదవి, కాంగ్రెసులో పదవి రెండూ సమానమే. వారికి ఏదైనా సేవయే ప్రధానము. ప్రస్తుతపరిస్థితులలో వారు కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నిక అవటం దేశానికి చాలా మేలు.

మనప్రణాళిక విజయవంతం కావాలంటే గాంధీగారి రోజుల్లో పలె నే ఇప్పుడుకూడా మనము వ్యవహరించాలి. దేశము అల్లాంటి నాయకుణ్ణి ఎన్నుకున్నది. ఆయనే శ్రీ సంజీవరెడ్డి వారి చిత్రపటాన్ని ఆవిష్కరించే అవకాశం కలిగించినందు కృతజ్ఞత చెపుతున్నాను"

నానిక స్వపరిపాలనా శాఖమంత్రి శ్రీ డి. సంజీవయ్యకూడా ఈ సభలో పాల్గొన్నారు.

అక్కడనుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో కలిసి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ తెనాలికి 20 మైళ్ళలోని పిట్టలవారి పాలెం వెళ్ళారు. అక్కడ శ్రీ సంజీవరెడ్డి భవనానికి శ్రీ నాడారు, శ్రీ నాడారుభవనానికి శ్రీ సంజీవయ్యశంకుస్థాపనలు చేశారు. ఈ సభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. బాపట్ల సమితి అధ్యక్షుడు శ్రీ మక్కెనా స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ దారిద్ర్య నిర్మూలనకు అంతా కలిసి కృషి చేయటం అవసరం అని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజు చెప్పారు.

"పట్టణాలవలెనే పల్లెలు కూడా అభివృద్ధి కావటం చాలా అవసరం. ఆంధ్రప్రదేశ్ అనేక విషయాలలో ముందంజగావుంది. నాగార్జున సాగర్ ప్రాజెక్టులాంటి ప్రాజెక్టులు నిర్మాణం జరగటం అదృష్టం. శ్రీ సంజీవ రెడ్డి గారు మంచి తీరుణములో కాంగ్రెసు అధ్యక్షులవుతున్నారు. ఇది మన కందరికీ కాక దేశం అంతకు లాభం, క్షేమం కాకూలే పని"అని శ్రీ నాడారు అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ తాము రాష్ట్రం విడిచి వెడుతున్నా ప్రజానీకమునకు సేవచేస్తూ నేవుండగలవని హామీ ఇచ్చారు.

అక్కడనుంచి ముఖ్య మంత్రులు మంతెనవారి పాలెం వెళ్ళి శ్రీ మంతెన వెంకట్రాజుగారి ఆతిథ్యంస్వీకరించారు. ఆ తిరుగువాత వీరు దుగ్గిరాలవచ్చారు.

భాయీసాబ్

"మీరు ఆలస్యంగా రావడమే మంచిదైంది: సావకాశంగా కూర్చోండి. ఆవిడ ఫిలిం పాటలు వినడానికి బ్రహ్మాండమైన జననమూహం చేరిపోయింది."

ఈ నెల 30, 31 తేదీలలో స్టేట్ బ్యాంక్ సిబ్బంది సమ్మె

శాస్త్రి అవార్డు ప్రకారం బకాయిలు చెలించనందుకు అసమ్మతి

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

విజయవాడ, డిసెంబరు 19: శాస్త్రి అవార్డుప్రకారం 1954 నుండి 1959 మార్చి నెలాఖరు వరకు రావలసిన బకాయిల నిమిత్తం ఈ నెల 30 వ తేదీ రెండుగంటలనుండి 31 వ తేదీ సాయంకాలంవరకు సమ్మెచేయాలన్న నిర్ణయాన్ని తప్పనిసరిగా తీసికోవలసివచ్చిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల సంఘాధ్యక్షుడు శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం నేటి సాయంకాలం ఇక్కడ వెల్లడించారు.

మధ్యాహ్నం రెండుగంటల తరువాత ప్రజలనుండి ధనాన్ని బ్యాంకు వారు తీసికోరనీ, 31 వ తేదీన ఇదలయింపులు ఉండవనీ, ప్రజలకు ఎలాంటి చిక్కు కలుగచేయరాదన్న భావంతో నే 30, 31 వ తేదీలను తాము ఎన్నుకొన్నామనీ ఆయన అన్నారు. ఈ బోనస్, ప్రయాణభత్యం, మూసివ్రైవరీ అలవెన్సు, ఓవర్ టైంభత్యం మొదలైనవన్నిటికి అవార్డు ప్రకారం మరూరు ఎనిమిది లక్షల రూపాయలు రావలసి ఉన్నదని కూడా ఆయన చెప్పారు. ఈ అవార్డును ప్రభుత్వం ఆమోదించినా దానిని అమలుచేయడం లేదనీ, దీనివల్ల ఇతర రాష్ట్రాలలో కన్నా ఆంధ్రప్రదేశ్ ఉద్యోగులు చిక్కులు పడవలసివస్తాందనీ అన్నారు. తాము కోరుతున్నది అధికజీతాలుగాని, అధిక సౌకర్యాలుగాని కాదనీ, గతంలో చేసిన పనికి ప్రభుత్వం ఆమోదించిన అవార్డు ప్రకారం రావలసిన సొమ్ము మాత్రమేనని ఆయన స్పష్టంచేశారు.

కాన్పూర్ టెస్ట్

కాన్పూర్, డిసెంబరు 20. ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెటు టెస్టులో ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్ 219 పరుగులకు పూర్తిఅయినది. జానూ పటేల్ తొమ్మిది వికెట్లు తీసుకొన్నాడు.

టీ వేళకు ఆస్ట్రేలియా జట్టు 7 వికెట్లకు వప్పానికి 208 పరుగులు చేసినది.

లంచ్ స్కోరు వివరాలు:

భారతజట్టు మొదటి ఇన్నింగ్స్—152
ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్—
పి. సి. మాక్డొనాల్డ్ (నాట్ ఆవుటు) 58
జి. సీ వెస్ట్ (పటేల్) 28
ఎస్ హార్వే (నాట్ అవుటు) 40
ఎక్ట్రా 10. మొత్తం ఒకవికెట్టుకు 128

భూగర్భంలో అణ్వాస్త్ర పరీక్షలు;

శాస్త్రజ్ఞుల మధ్య విభేదాలవల్ల జినీవా సమావేశం వాయిదా

బ్రిటన్‌లో నేల అడుగున తొలి ప్రయోగం

జినీవా, డిసెంబరు 19: అణ్వస్త్ర పాటవ పరీక్షల రద్దుకై జరుగుతున్న మూడురాజ్యాల మహాసభ జనవరి 12 వ తేదీకి వాయిదాపడింది. భూగర్భంలో జరిగే అణ్వాయుధ పరీక్షలను కనుగొనే విధానంపై శాస్త్రజ్ఞులమధ్య ఏకాభిప్రాయం పొసగనందున చర్చలను వాయిదా వేయవలసివచ్చింది.

భూమి కంపించినప్పుడు కాని లేదా రహస్యంగా భూగర్భంలో అణ్వాయుధాలాటల పరీక్షలు జరిగినప్పుడుగాని ఆయా ప్రదేశాలను తనిఖీ చేసేందుకు ప్రతినిధులను పంపడంపై శాస్త్రవేత్తల మధ్య సమాధానం కుదరలేదు.

నేటి సమావేశానంతరం సోవియట్ ప్రతినిధి శ్రీ సెమ్యోన్ సారాస్కిన్ విలేకరులతో మాట్లాడుతూ తాము ఒక ఒప్పందానికి రాకుండా వెళ్ళిపోయడమే శాస్త్రజ్ఞుల ఏకైక లక్ష్యంగా తోస్తున్నదని విమర్శించారు. వివిధ స్థాయిలలో చర్చలు జరపరాదని శాస్త్రజ్ఞులు పట్టుబట్టకపోతే భారం రాజులలో రాజీ కుదిరి వుండేదన్నారు.

అణ్వస్త్ర పరీక్షలను సులభంగా కనుగొనేందుకు కొత్తవిధానాలు చెయ్యడం పైమాత్రమే శాస్త్రవేత్తల మధ్య సమాధానం పొసగినట్లు పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధి ఒకరన్నారు.

క్రితం సంవత్సరం అక్టోబర్ 31 వ తేదీనుంచి ఈ రాజ్యత్రయ సమావేశం జరుగుతున్నది. నేటికి 150 పర్యాయాలు సమావేశం జరిగింది.

నేటి సమావేశానంతరం విలువడిన ప్రకటనలో క్రిందివిధంగా కలదు:

సాంకేతిక విషయ సంఘంవారు రాజ్యత్రయ సమావేశానికి తమ నివేదికను సమర్పించారు. దీనిని ప్రతినిధులు తమతమ ప్రభుత్వాల పరిశీలనకు పంపుతారు. నివేదిక ప్రతులను సమితి సభ్యత్వ రాజ్యాలకు ఈ సమస్యలో ఆసక్తికల్గిన తటస్థులకు అందజేయాలి.

అమెరికా ప్రతినిధిబర్గర్ ప్రతిపాదన పై సభాసభను 1960 జనవరి 12 వ తేదీకి వాయిదా వేశారు మైనది."

శాస్త్రజ్ఞుల నివేదిక వెంటనే వెల్లడికాక పోయినప్పటికీ రహస్యంగా భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలు జరిగినట్లు అనుమానంతో ఒకప్పుడు పరిశీలక బృందాలను పంపించేందుకు ఏయే సాక్ష్యాధారాలు, నిదర్శనాలు అవసరమనే విషయంపై వారికి ఏకాభిప్రాయం లేదనుకొంటున్నారు.

బ్రిటన్‌చే భూమి అడుగున పరీక్ష

గ్లెనిర్డన్ (ఇంగ్లండు), డిసెం 19: బ్రిటిష్ అణుశక్తి సంఘంవారు నేటి రాత్రి భూగర్భంలో అణ్వస్త్ర పాటవ పరీక్ష జరిపారు. వీరు పరంపరగా జరుపతున్న పరీక్షలలో ఇది మొదటిది.

భూగర్భంలో జరిగే చిన్న అణ్వస్త్రాల పాటవపరీక్షలను కనుగొనడం సాధ్యమా కాదా అన్న విషయం తేల్చుటకు నిమిత్తం ఈపరీక్షలను తలపెట్టారు.

50 మైళ్ళు దూరంలో వున్న పరికరాలు సయితం నేటి పరీక్షలను కనుగొన్నవి.

పారిస్‌లో అగ్రనాయక సభ

పారిస్, డిసెంబరు 20: పారిస్‌లో ఏప్రిల్‌లో ప్రాంక్ఫర్టు రాజ్యాల అగ్రనాయక సభి జరపవలెనని పాశ్చాత్య అగ్రరాజ్య అధినాయకులు నిర్ణయించినట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది.

బాన్, డిసెం 19: బాన్ కార్పొరేషన్ మేయరు గా జనసంఘం అభ్యర్థి రాజకుమార్, అలహాబాద్ కార్పొరేషన్ మేయర్ గా కాంగ్రెస్ అభ్యర్థి నాథ్ పాండే ఎన్నికైనారు.

భారతదేశ

ఫిలిండివిజన్

వార్తా చలనచిత్ర ప్రదర్శనము

శేవునిపిల్లలు, ఆవార్యా జేసిబోస్, ఇండస్ట్రియల్ మైసూరు 11, పాటి రాజసూయ, ఖజారస్, మరియు ఇటీవలి భారతి వార్తా చిత్రములు.

పోను, మంగళ, బుధ, గురు వారములు సా॥ 6 గంటలకు పిల్లల థియేటరు (మౌంట్ రోడ్) ప్రవేశం: 25 న॥పై.

DA-59/443

మద్రాసు స్మాల్ కాజ్ కోరు

దావా నెం. 6051/59

వాదులు: ఆర్. ఎతిరాజయ్య & వన్ ప్రతివాది: వై.సి. రెడ్డి, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్.

రు 215 లు, ఖర్చులు రాబట్టుకొనే దాఖలైన పైదావా 12 1.60 తేదీ 111వ కోర్టులో విచారింపబడునని నోటీసు యివ్వడమైనది. ఆర్. తిరుమలై తాతాచారియార్, వాదుల అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ హిందూమత ధర్మాదాయ సంస్థల పరిపాలన శాఖ

కమిషనరువారి కార్యాలయం, పి. బి. నెం. 103, హైదరాబాద్.

నోటీసు దరఖాస్తు నెం. 31/59-Jdl/Misc-1. తేది 11-12-59.

1951 సం॥ నెం. 19 ఆక్టు-హిందూమత ధర్మాదాయ సంస్థల చట్టములోని సెక్ష 5 29 (1) యొక్క నిబంధనల ప్రకారము నోటీసు.

అనంతపూరుజిల్లా, గుత్తి తాలూకా, తిమ్మంచర్ల గ్రామం శ్రీ కోదండ రామస్వామి దేవస్థానము ఎడిక్యూటివ్ ఆఫీసరు, సదరు దేవస్థానమునకు గుంతకల్లు మునిసిపల్ యేరియాలో క్రింద వివరించిన షెడ్యూలు ప్రకారంగల భూమి 814 ఎ॥ 7గు॥ లని స్థిరముగలదానిని బహిరంగ వేలములో విక్రయించుటకు అంగీకారపు వుత్తరవులు కోరుచూ, దరఖాస్తు చేసియున్నారు గాన, ఇందులో ఆసక్తి గలవారు తమకు యిందు విషయమైగల ఆక్షేపణలు మరియు సలహాలు వ్రాతమూలకముగా పై ఆఫీసునకు 18-1-1960 తేదీన లేక అంతకుముందుగా చేరగలట్లు వ్రాతమూలకముగా వ్రాయగోరుచున్నారు.

షెడ్యూలు.

1. చేయదలచిన వ్యవహారముయొక్క తరహా: బహిరంగ వేలము.
2. పై వ్యవహారమునకు సంబంధించిన ఆసుల సరియైన వివరము—సర్వే నెంబరు, విస్తీర్ణము వగైరా విషయములు.

గ్రామం పేరు, తాలూకా పేరు, జిల్లా పేరు	సర్వే నెం.	విస్తీర్ణం	హద్దులు
గుంతకల్లు మునిసిపాలిటీ యేరియా లోపల, గుత్తి తాలూకా, అనంతపూరు జిల్లా.	1F4 D		తూర్పు: రోడ్డు స్థలం పడమర: రోడ్డు. ఉత్తరం: ఎ. తిప్పస్వామి భవనము దక్షిణం: బండెయ్య గంగారాంధివంశులు
	69	829 6/9 చ॥గ॥	
	70	391 ,,	
	71	93 8/9 ,,	
	మొత్తము	1-14 ఎ॥ 1గు॥	

4. పదరుధూములను అమ్మదలచి యెడలరాగలసుమారు మొత్తముయ. 10000

కమిషనరు.

నెల్లూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

మునిసిపల్ కమీషనరువారిచే 30-12-1959 తేదీన సా॥ 4 గంటలవరకు యీ క్రింద పనులకు సీలువేసిన టెండరులు తీసుకొనబడును. ప్రతి టెండరు వెంట నిర్ణయించిన ధరావత్తు చెల్లించి పొందిన రసీదు జతపర్చి పంపవలెను. ఇతర వివరములు నెల్లూరు మునిసిపల్ ఇంజనీయరుగారినుండి ఆఫీసు పనిదినములలో పనిచేయు గంటలలో తెలుసుకొనవచ్చును.

వరుస నెం	పని వివరము	యెస్టిమేటు మొత్తం	ధరావత్తు మొత్తం	పని పూర్తిచేయు కాలము
		రు.	రు.	
1.	ఆర్.యస్.ఆర్. మునిసిపల్ హైస్కూలులో 6 గదులుగల ఒక బ్లాకు కట్టుట	12700/-	635/-	31-3-60
2.	కౌంకర్ల వారివీధికి, యెడ్లవారి వీధికి దుండువారివీధికి దుమ్ము లేని రోడ్డు వేయుట	3600/-	120/-	31-3-60
3.	లోఇన్కమ్ వారికి కట్టిన పది గదులకు బాత్ రూములు కక్కసులు కట్టుట	7800/-	390/-	31-3-60
4.	గొల్లపాలెంలో వుండు యెలిమెంటరీ స్కూలుకు కాంపౌండు గోడకట్టుట	4500/-	225/-	31-3-60
5.	సుబేదారుపేటలో ఒక పండుకు దుమ్ములేని రోడ్డు వేయుట.	4100/-	205/-	31-3-60

మునిసిపల్ ఆఫీసు, నెల్లూరు, 14-12-59. } కమీషనరు.

టెండరు నోటీసు

ఈ దిగువ చేసేతి పరికరముల సరఫరాకు సీలువేసిన టెండర్లు ఆంధ్రదేశ చేనేత సహకార సంఘం లిమిటెడ్, రీజియనల్ మార్కెటింగు ఆఫీసరు, రాజమండ్రివారిచే ది 2-1-1960 సాయంత్రము 3 గంటలవరకు తీసుకొనబడును. డిపాజిట్టు లేని టెండర్లు అంగీకరించబడవు. టెండర్లు పెట్టదలచినవారు టెండరు షరతులు, వివరములు ఆఫీసు పనిచేయు కాలములలో (అనగా ఉదయం 10 లు లగాయతు సాయంత్రం 5 గంటల వరకు) కాని ఆఫీసుకు వ్రాసిగాని తెలుసుకొని నిర్ణీత టెండరు ఫారములు తీసుకొనవలెను. నిర్ణీత టెండరు ఫారములలో టెండర్లు సకాలములో రీజియనల్ మార్కెటింగు ఆఫీసరుగారికి చేర్చవలెను.

వరుస నెం.	చేనేత పరికరముల వివరములు	కావలసిన సంఖ్య	కట్టవలసిన ధరావతు
			రు.
1.	పర్సాపురం సమూహ బట్టరు లేకితో తయారు కాబడిన నేతమగ్గములు (Sleys)	85	50-00
2.	పామర్లకోట సమూహ బట్టరు లేకికర్రతో చేయబడిన మగ్గములు (Sleep)	140	200-00
3.	పడుగు వేయు మరఆసు (Warpling Machine) మంచి బట్టరు లేకితో చేయబడినది. ఒక్కొక్క మరాసుకు 15 రాట్నములు 800 కక్కుడుబ్బాలు వుండవలెను.	20	250-00
4.	చీరలు, దోవతులు వగైరా ప్రెస్సు చేసి నున్నగా తయారుచేయు ప్రెస్సు మిషన్లు చిన్నసైజువి,	40	65-00

షరా: సీలువుబట్టి పరికరముల సంఖ్య ఎక్కువగాని తక్కువగాని మార్చబడును.

రాజమండ్రి, 17-12-1959. } రీజియనల్ మార్కెటింగు ఆఫీసరు, హౌండ లూమ్సు రాజమండ్రి.

టెండరు నోటీసు

సీలు వేయబడిన టెండర్లు ఈ దిగువ ఉదహరించిన పనులకు వాటికి ఎదురుగా పేర్కొనబడిన పి. బ్యు.డి., ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వారిచే వారి ఆఫీసులో ది 11-1-1960 తేదీ సాయంకాలము 5॥ 3-00 వరకు తీసుకొనబడును.

పనియొక్క పేరు	కంట్రాక్టు ఫారము	టెండరు డిపాజిట్టు	టెండరు ఫారము ఒకటిగు వాపసు కొనబడును	టెండరు ఫారములు అమ్మబడు నిరోధించ బడిన తేదీ	టెండరు ఫారములు ఇచ్చువట్టి, టెండర్లు తీసుకొనవట్టి వ్యక్తి
		రు.	రు.		
1. పాలకొల్లం తాలూకా ఆఫీసు భవనము నిర్మించుటకు పునాదికి పైభాగము మాత్రము	కె. 2	5,100	6-12	28-12-59	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.డబ్ల్యు.డి. శ్రీకాకుళం డివిజను, శ్రీకాకుళం.
2. విశాఖపట్నం పాడిపరిశ్రమ కేంద్రపు అభివృద్ధి—పాడిపరిశ్రమ భవనము కిట్టుట	కె. 2	4,880	5-10	28-12-59	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.డబ్ల్యు.డి స్పెషల్ బిల్డింగ్సు డివిజన్ విశాఖపట్నం-4.
3. డబ్ల్యు. డి. వాల్తేరు సర్కిల్, మహారాణిపేట.					సూపరింటెండింగు ఇంజనీరు,

కుటీరపరిశ్రమలపై క్రొత్త పుస్తకం

వివిధ లాభసాటి పరిశ్రమల పూర్తి వివరములు అందుకు అవసరమైనముడిసరకులు యంత్రాల పరికరాలు లభించే ప్రదేశములు తెలుపబడి యున్నవి. వెల రు. 6. పోస్టేజి రు. 1. Cottage Industry (A.P.F. 53) P.B. 1262, Delhi 6.

స్మాల్ కాజెస్ కోర్టు, మద్రాసు

దావా నెం. 5680/59

వాదులు: మెసర్స్ లక్కీ ఎలెక్ట్రికల్స్, తిరుపుర భాగస్తుడు అహమ్మద్ ఘూరూ. ప్రతివాదులు: స్వంతి ఎలెక్ట్రిక్ కంపెనీ, గుంటూరు.

రు. 51-12 లకు ఖర్చులకు దాఖలైన పైదావా IVవ జడ్జి 28-12-59 ఉ॥ 11కు విచారింపబడునని నోటీసు యివ్వడమైనది. ఎస్ రామానుజాచారి, వాదులు అడ్వకేటు

పోస్టల్ లైఫ్ ఇన్సురెన్సు

పాలిసీపోయింది

శ్రీ కే. నారాయణస్వామిగారి నెం. 82100-C/70054 పోస్టల్ ఇన్సురెన్సు పాలిసీ పోయినది. సర్వమైన ఆక్షేపణలు యీ నోటీసు ప్రకటించిన తేదీలగాయతు ఒక నెలదినములలోగా యీ క్రింది సంతకముదారుకు చేరుకున్నచో ఇన్సూరుచేసిన పై వారికి డూప్లికేటు పాలిసీ జారీచేయబడును.

ఎస్. ముఖర్జీ, డిప్యూటీ డైరెక్టర్, పి.ఎల్.ఐ కలకత్తా. DA-172 (3)

ఆగ్నేయ రైల్వే

కాలరీ సైడింగులో సరకుల దింపుటకు అనుమతించు ఉచితకాలము

1960 జనవరి 1 వ తేదీనుండి కాలరీ సైడింగులవద్దను, లేక డిపోలవద్దను సరకుల దింపుటకు అనుమతించు ఉచిత కాలము ప్రస్తుతము అనుమతించు 48 గంటలనుండి 24 గంటలకు తగ్గింపబడును. పై తెలిపిన కాలములోగా సరకుల దింపకొనకపోయినచో, వాగను స్టేషను వద్ద వచ్చి ఆగిన కాలమునుండి వాగను ఖాళీచేయువరకు-సరకు దింపుటకు పట్టు 8 గంటల కాలము, స్టేషనునుండి నిర్ణీత సైడింగునకు లేక డిపోకు చేర్చు కాలము మినహా-పట్టు కాలమునకు డెమురేజి ఛార్జీ చేయబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

ప్రకటన

చిత్తూరు పశువుల ఆసుపత్రిలో జరుపబడు కంపౌండర్ల శిక్షణ పొందుటకు గాను చిత్తూరు, కడప జిల్లాలలోని అభ్యర్థులనుండి 25-12-59 తేదీలోగా దిగువ సంతకము చేసినవారిచే దరఖాస్తులు కోరబడుచున్నది. ఈ కోర్సు 1-1-60 తేదీనుండి ఆరు నెలలపాటు జరుగును. అవసరమైనచో ఒక సంవత్సరమువరకు పొడిగింపబడును. శిక్షణకాలములో యెన్నుకొనబడిన ప్రతి అభ్యర్థికి నెల 1కి రూ. 15 లస్టయిఫండు యివ్వబడును.

కనీస విద్యార్హతలు, వయస్సు: ఎస్.ఎస్.ఎల్.సి. లేక హైచ్.ఎస్.సి. పరీక్షలో కృతార్థులయి వుండవలెను. వయస్సు 21-1-60 నాటికి 18 సంవత్సరములకు పైగా 22 సంవత్సరములకు లోగా వుండవలెను.

ప్రత్యేక దరఖాస్తుఫారములకొరకు ప్రభుత్వ ఆఫీసులలో "XXX-Animal Husbandry Receipts-Other Receipts" అనే పద్దుక్రింద ఒక రూపాయి జమకట్టి చలానా రసీదుతో 15 నయాపైసలు అంటించిన కవరుపంపి ఆఫీసునుండి పొందవచ్చును. పదరు ఫారములలో పంపబడిన దరఖాస్తులు పరిశీలింపబడవు.

అబ్దుల్ కరీంఖాన్, జిల్లా పశువైద్యాధికారి, చిత్తూరుజిల్లా, చిత్తూరు.

యు ఈస్ట్రన్ షిపింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,

మద్రాసు-నాగపట్నం/స్ట్రెయిట్స్

t. s. s. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

పై నౌక మద్రాసునుండి 22-12-59 తేదీన నాగపట్నంనుండి 23-12-59 తేదీనను బయలుదేరి పోవును. మద్రాసులో నౌక యొక్క యేర్పాట్లు వార్తు క్వేలో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమగును. నౌక సాయంత్రం 4 గంటలకు బయలుదేరును. ఏజెంట్లు:

కే. పి. వి. షేక్ మహమద్ రౌథర్ & కంపెనీ,

41, లింగిచెట్టివీధి, మద్రాసు-1

ఫోన్: 4972. తంతి: "Eastshipco"

విజయవాడకు రోటరీగవర్నర్ రాక

స్థానికక్లబ్ సన్మానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 18: రోటరీ గవర్నరు శ్రీ ఐ. ఆర్. శాస్త్రి నిన్న పాయంకాలం స్థానిక రోటరీక్లబ్ సమావేశంలో మాట్లాడుతూ రోటరీ సంస్థ ఆశయాలను, రోటేరియనుల విధులను వివరించారు.

ఈ సమావేశానికి స్థానికక్లబ్ అధ్యక్షుడు శ్రీ రాఘవరావు అధ్యక్షతవహించారు. ఆయన గవర్నరుకు, అతిథులకు స్వాగతం చెప్పారు. క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ యం. సత్యనారాయణ క్లబ్ కార్యక్రమాలపాలను వివరించి, గవర్నరును సభ్యులకు పరిచయం చేశారు.

అంతకుముందు డాక్టర్ పట్టాభి మరణానికి సంతాపసూచకంగా రెండు నిముషాలు లేచి నిలబడ్డారు.

తమ పదవీకాలంలో గవర్నరు ఒక్కసారయినా ప్రతికబ్ కు వెళ్లాలి. ఈ సందర్భంగా ఆంధ్రలోని వివిధ ప్రాంతాలు పర్యటిస్తూ, శ్రీ శాస్త్రి నిన్న ఇక్కడకు వచ్చారు.

ఒకరినొకరు పరిచయం చేసికొనడం ద్వారానూ, గుర్తించుకొనడం ద్వారానూ అంతర్జాతీయ సుహృద్భావాన్ని పెంపొందింపజేయడమే రోటరీక్లబ్ లక్ష్యమని శ్రీ శాస్త్రి తెలిపారు. వ్యక్తిగతంగా చేయలేని సత్కార్యాలన్నిటిలో సంస్థ పాల్గొంటుందనీ, విద్యార్థులకు వసతిగృహాలు, పాఠశాలలు, కట్టించారనీ. విద్యార్థులకు ధనసహాయం, ముసలివారికి విశ్రాంతిగృహాల నిర్మాణం, క్షయ ఆస్పత్రుల నిర్మాణం మొదలైన పనులెన్నో చేశారనీ చెప్పారు. ఇతర దేశాలలో ఉన్నతి విద్యాభ్యాసానికి కూడా సహాయం చేస్తున్నామనీ, ఇందువల్ల ప్రస్తుతం వేయిమందికి పైగా ఉపకారం పొందుతున్నారనీ, తెలిపారు. ఈ సంస్థలో చేరడంవల్ల ధనరూపేణా లాభం కలిపించక పోవచ్చునేకాని సభ్యులుగా చేరినవారికి, జాలికి ఎంతో మేలు కలుగగలదనీ అన్నారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ గోపాల్ వందనసమర్పణ చేశారు. క్విజ్ లో శ్రీ చింతా సత్యనారాయణ, శ్రీ కల్లూరి శ్రీ రామమూర్తికి బహుమతులు వచ్చాయి.

అనంతరం విందు జరిగింది.

వెస్ట్ ఇండీస్ లో ఇంగ్లండు జట్టు

బ్రిడ్జిటౌన్ (బార్బడాస్), డిసెంబరు 18: వెస్ ఇండీస్ లో పర్యటనకు ఎమ్. సి. సి. జట్టువారు నిన్న ఇక్కడికి చేరుకొన్నారు. ఈ జట్టుకు పి. బి. హెచ్. మే నాయకుడు.

వెస్ట్ ఇండీస్. ఇంగ్లండు జట్లకు బార్బడాస్ లో జనవరి 6 వ తేదీనుంచి మొదటి టెస్టు జరుగుతుంది.

పురపాలకసంఘాల పారిశుధ్యశాఖ మేస్త్రీలు

గుడివాడ, డిసెంబరు 6. ఆంధ్రరాష్ట్ర పురపాలక సంఘాల పారిశుధ్య శాఖ మేస్త్రీల సంఘ సర్వసభ్య సమావేశం జనాబ్ యస్. ఎ. వహాబ్ అధ్యక్షతన జరిగింది. శ్రీ టి. అప్పారావు మేస్త్రీల పరిస్థితులు, వారు ఎదుర్కొనే చిక్కులు వివరించారు. శ్రీ జాకబ్, శ్రీరాములు (శ్రీ హుస్సేన్, మాట్లాడారు.

అపరిశుభ్రమైన ధరల మూలంగా దుర్భర జీవితాలు గడిపే చిన్న ఉద్యోగులకు ఇంటి అద్దె అలవెన్సు నిలుపుదల చేసినందుకు నిరసిస్తూ కార్యాచరణ సంఘ ఆదేశాలకై సిద్ధం గావాలని సభ్యులను హెచ్చరిస్తూ, తీర్మానించారు శ్రీ దుర్గయ్య వందనమర్పించారు.

చేతివృత్తుల ద్వారా స్త్రీలకు సహాయం

కర్నూలు, డిసెంబరు 15: పట్టణంలో స్త్రీలకు ప్రత్యేకంగా చేతివృత్తుల సహకార సంఘాలు నెలకొల్పాలని, శ్రీమతి వై. వి. శేషమ్మ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన చేతివృత్తుల ప్రదర్శన స్త్రీల జినోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ సూచించారు.

సమావేశానికి స్త్రీల కళాశాల ప్రిన్సిపాలు కుమారి సథానియల్ అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్తు సభ్యురాలు శ్రీమతి పి. రామానుజమ్మ, పట్టణ మహిళా కాంగ్రెసు కార్యదర్శిని శ్రీమతి యస్. వెంకటసుబ్బమ్మ చేతివృత్తులు అవశ్యకతను గురించి, ప్రసంగించారు.

కర్నూలులో 5 వ తేదీనుండి 13 తేదీవరకు ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాలు శ్రీ పి. వెంకటరమణయ్య ప్రారంభోత్సవం చేశారు. జిల్లా [illegible] వివిధ ప్రాంతాలనుండి తయారైన వస్తువుల ప్రదర్శనమంటపాలు ఏర్పాటు చేశారు.

జ్యోతిషం

పిదుప్రశ్నలు వ్రాసికవరులో వేసిమీరు నీలువేసి పంపిన కవరు విప్పకనే సరియైన ఫలితములు వ్రాసి మీ కవరుతో సహా చేర్చి వి. పి. చేయుటకు రు. 2/-

శ్రీ దేవీ ప్రసన్న, బెంగుళూరు—2.

క్రీడారంగం

భారత జట్టు 152 పరుగులకు అవుటు

ఆస్ట్రేలియా తో రెండవ టెస్టు: డేవిడ్సన్, బేనాడ్ల బౌలింగ్ ప్రతిభ

కాన్పూర్, డిసెంబరు 19: ఆస్ట్రేలియాతో నేడు ఇక్కడ ప్రారంభమైన రెండవ క్రికెట్ టెస్టులో భారతీయ ఆటగాళ్ళు మరొక పర్యాయం విఫలురై 152 పరుగులకు అవుటు అయ్యారు. ఆటకు మిగిలిన 24 నిమిషాల వ్యవధిలో ఆస్ట్రేలియా ఓపెనింగ్ బాట్స్‌మన్ కాలిన్ మాక్డొనాల్డ్, గేవిన్ స్టీవెన్స్ అవుటు కాకుండా 23 పరుగులు చేశారు.

ఈసాయంకాలానికి ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్సులో ఇంకకేవలం 129 పరుగులు మాత్రమే వెనుకపడి ఉన్నది. ఈ పరుగులు చేయడం ఆస్ట్రేలియా ఆటగాళ్ళకు లెక్కకాదు.

ఇక్కడి గ్రీన్‌పార్కులో కొత్తగా వేసిన టర్ఫ్ పిచ్ మీద ఈపోటీ సాగుతున్నది. ఆట ప్రారంభమైన మొదటి రోజు ఉదయమే పిచ్ 'స్పిన్' బౌలింగుకు అనుకూలంగా ఉన్నది.

అయితే పిచ్ వల్ల లాభంపొందాలిగిన స్థితిలో భారతజట్టు లేదు. సుభాష్ గుప్తే ప్రస్తుతం వెస్ట్ ఇండీస్ లో ఉన్నాడు. గులామ్ అహ్మద్ క్రికెట్ నుంచి విరమించుకొన్నారు. ఇప్పటి ఆటగాళ్లు వారితో పోల్చదగినవారు కారు. ఒక్క ఆశాకిరణం మాత్రం ఉన్నది. ఈ వేళ తాను బౌలే చేసిన ఆఖరి ఓవర్ లో జానూ పటేల్ ఒక్కగా 'స్పిన్' చేయగలిగారు. ఈ వేళ బేనాడ్ పిచ్ ను ఉపయోగించుకొన్నంతి సమర్థంగాను పటేల్ కూడా రెపు స్పిన్ చేయవచ్చు.

భారతజట్టు కొప్పన్ రామ్ సందీప్ గలిచారు. మొదట బాట్ చేయనిశ్చయించారు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్లు అలెక్ డేవిడ్సన్, అయాన్ మెక్కిఫ్‌లను పంకజ్ రాయ్, వారి కంట్రాక్టర్ సమర్థంగా ఎదుర్కొన్నారు.

భారతీయులు ఫాస్ బౌలింగును సరకు చేయకపోవడంతో బేనాడ్ ఒక వంక బాల్ చేయ ప్రారంభించారు. మొదట అంతగా 'స్పిన్' చేయలేక పోయారు. అయినా బేనాడ్ సుభారతీయ బాట్స్‌మన్ ప్రతిఘటించలేక ఇట్టిపోవుటకు అయ్యారు.

కేవలం ఇద్దరు మాత్రం ఆస్ట్రేలియా స్పిన్ బౌలింగును ఎదుర్కొనగలిగి నైపుణ్యం ప్రదర్శించారు. వారు సందూబోర్డె, బాపూ నడ్కర్ణి. ఆఖరి వారితో సురేంద్రనాథ్ కూడా సాహసంతో బాట్ చేశారు. బేనాడ్ బౌలే చేసిన ఒక ఓవర్ లో రెండు బౌండరీలు కొట్టినారు. మొత్తిమీద సలుగురు ఆటగాళ్ళు తిలకు 20 పరుగులకు మించి చేశారు. దానివల్ల 'పిచ్' స్థితి అంత క్లిష్టంగా లేదని స్పష్టం అవుతుంది.

భారత జట్టును తక్కువ పరుగులకు అవుటు చేసినవారు స్పిన్నర్ బేనాడ్, ఫాస్ బౌలరు అలెక్ డేవిడ్సన్. డేవిడ్సన్ ఒకదశలో 17.1 ఓవర్లలో (ఆరు మెయిడెన్స్) 21 పరుగులకు అయిదు వికెట్లు తీసుకొన్నారు.

అలెన్ డేవిడ్సన్.

స్కోరు వివరాలు:

భారతజట్టు మొదటి ఇన్నింగ్సు—	
పి. రాయ్ (బేనాడ్)	17
ఎస్. జె. కంట్రాక్టర్ (బేనాడ్)	24
పి. ఆర్. ఉమ్రిగార్ (క్లిక్)	6
అబ్బాస్ అలీబేగ్ (డేవిడ్సన్)	19
సి. జి. బోర్డె (డేవిడ్సన్)	20
జి ఎస్. రామ్‌చంద్ బేనాడ్)	24
ఆర్. బి. కెన్నీ (డేవిడ్సన్)	0.
ఆర్. జి. నడ్కర్ణి (డేవిడ్సన్)	25.
ఎస్. ఎస్. తిరువే (బేనాడ్)	1.
జానూ పటేల్ (డేవిడ్సన్)	4.
సురేంద్రనాథ్ (నాట్ అవుటు)	8.
ఎక్ స్ట్రా	4.
మొత్తం	152.

వికెట్లు పడ్డమైన దశలు: 1-38, 2-47, 3-51, 4-77, 5-112, 6-112, 7-156, 8-128, 9-141.

బౌలింగు వివరాలు:

డేవిడ్సన్	20, 1-7-31-5
మెక్కిఫ్	8-2-15-0
బేనాడ్	25-8-63-4
రోర్క్	2-1-3-0
క్లిన్	19-7-36-1

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సు—

సి. సి. మాక్డొనాల్డ్ (నాట్ అవుటు)	14.
జి. సీవన్స్ (నాట్ అవుటు)	9
ఎక్ స్ట్రా	0
మొత్తం వికెట్ నష్టం లేకుండా	23.

ఇంకా బాట్ చేయవలసిన వారు: ఆర్. ఎన్. హార్వే, ఎన్. ఒనీల్, ఎ. డేవిడ్సన్, కె. మాకే, ఆర్. బేనాడ్, ఐ. మెక్కిఫ్, బి. జార్మన్, ఎల్. క్లిన్, జి. రోర్క్.

డ్యురాండ్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 19: డ్యురాండ్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటు నేడు ఇక్కడ ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 28 జట్లు ఈ టూర్నమెంటులో పాల్గొంటున్నవి.

నేటి పోటీలలో భారత విమానబలం జట్టు 3-1 గోల్సుతో జబ్బల్‌పూర్ జిల్లా సంఘాన్ని; సీమా యాంగ్ మెన్ జట్టు 2-1 గోల్సుతో అంబాలా జిల్లా ఫుట్‌బాల్ సంఘాన్ని ఓడించి రెండవ రౌండు చేరినవి.

కుమారి ఆర్నాల్డ్ కు ఛాంపియన్ షిప్

కేంద్ర భారత టెన్నిస్ పోటీలు

అలహాబాదు, డిసెంబరు 19: కేంద్ర భారత లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్ స్త్రీల సింగిల్స్ ఫైనల్ లో నేడు కుమారి మిమీ ఆర్నాల్డ్ (అమెరికా) 6-3, 6-4 స్కోరుతో కుమారి మార్గరెట్ హౌలియర్ (ఆస్ట్రేలియా)ను ఓడించారు.

పురుషులు డబుల్స్ సెమిఫైనల్ రౌండులో సెట్ (ఆస్ట్రేలియా), బే (రోడీషియా) 6-4, 6-3 స్కోరుతో ఆర్. కృష్ణన్, ప్రేమ్‌జిత్ లాల్ (భారత్)లను; యు. మ్మిడిట్, లండీ క్విస్ట్ (స్వీడెన్) 6-4, 7-5 స్కోరుతో బారీమూకీ, మైక్ ఫ్రాంక్స్ (అమెరికా)లను ఓడించారు.

ఆసియా టెన్నిస్ పోటీలు నేడే ప్రారంభం

కలకత్తా, డిసెంబరు 20: ఆసియా లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్ రేపు కలకత్తా పౌర క్లబ్‌లో ప్రారంభం అవుతుంది.

ఈ పోటీలలోను, జనవరి 4 వ తేదీనుండి ఢిల్లీలో జరిగే భారత జాతీయ టెన్నిస్ ఛాంపియన్ షిప్స్‌లోను కూడా పాల్గొనడానికి అమెరికా డేవిస్ కప్ ఆటగాడు జారీమూకీ అంగీకరించినట్లు క్లబ్ కార్యదర్శి శ్రీ గణేష్ దే ప్రకటించారు.

ఆసియా టెన్నిస్ సింగిల్స్ పోటీలలో 64 మంది పాల్గొనవచ్చు.

అఖిలభారత లాన్ టెన్నిస్ సంఘం అధ్యక్షురాలు రాజకుమారి అమృత్ కౌర్ ప్రత్యేక ఆహ్వానం పురస్కరించుకొని ఈ పోటీలలో పాల్గొనడానికి రష్యా ఆటగాళ్ళు కూడా వస్తున్నారు. వారు జాతీయ పోటీలలో కూడా పాల్గొంటారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

గుంటూరు మండలం

పోటీల ఫలితాలు

నరసారావుపేట, డిసెంబరు 16:- ఆంధ్ర విశ్వవిద్యాలయం అంతర కళాశాలల టూర్నమెంట్లు గుంటూరు మండలం పోటీలు ఇక్కడి ఎస్. ఎస్. అండ్ ఎన్. కళాశాల మైదానంలో డిసెంబరు 7 నుంచి 10 వ తేదీ వరకు జరిగినవి.

ఆయా ఫైనల్ పోటీలలో ఈ దిగువ పేర్కొన్న కళాశాలల జట్లు గెలుపొందినవి:

హాకీ- టెన్నిస్, టేబుల్ టెన్నిస్- వ్యవసాయ కళాశాల, బాపట్ల.

ఫుట్ బాల్ -ఆంధ్ర క్రైస్తవ కళాశాల గుంటూరు.

బాస్కెట్ బాల్, వాలీ బాల్ — హిందూ కళాశాల, గుంటూరు.

కబడ్డీ, బాల్ బాడ్మింటన్-ఎ. ఎస్. ఆర్. కళాశాల, తెనాలి.

బాడ్మింటన్ (సింగిల్స్)-వైద్య కళాశాల, గుంటూరు. స్వ. వి.

రాజమండ్రి క్రికెట్ పోటీ

రాజమండ్రి, డిసెంబరు 13:

ఇక్కడ జరిగిన క్రికెట్ పోటీలలో వీరభద్రపురం క్రికెట్ క్లబ్ జట్టు 51 పరుగుల తేడాతో రాజమండ్రి క్రికెట్ క్లబ్ జట్టుపై ఓడించినది.

వీరభద్రపురం జట్టులో చంద్రశేఖరరావు సమర్థంగా బాట్ చేసి 58 పరుగులు చేశారు. 12 బౌండరీలు కొట్టినారు.

స్కోరు వివరాలు:

వీరభద్రపురం క్రికెట్ క్లబ్-96 (చంద్రశేఖరరావు 18, కృష్ణారావు 15 నాట్ అవుటు; హరిగోపాల్ 25 పరుగులకు అయిదు, డి. రామారావు 15 పరుగులకు మూడు.)

రాజమండ్రి క్రికెట్ క్లబ్—45.

(రాధాకృష్ణ 14 పరుగులకు నాలుగు, చంద్రశేఖరరావు 20 పరుగులకు నాలుగు, మోహనరావు ఒక పరుగుకు రెండు.)

ఒరిస్సా వెయిట్ లిఫ్టింగ్ కుస్తీ పోటీలు

బరంపురం, డిసెంబరు 19. ఒరిస్సా కుస్తీ, వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్స్ ఇక్కడ 1960 జనవరి 9, 10 తేదీలలో జరుగుతవి. ఒరిస్సా కుస్తీ, వెయిట్ లిఫ్టింగ్ సంఘం, గంజాంజిల్లా ఎథ్లెటిక్, ఒలింపిక్ సంఘము ఈ పోటీలను సంయుక్తంగా నిర్వహించనున్నవి.

గంజాంజిల్లా ఎథ్లెటిక్, ఒలింపిక్ సంఘం యాజమాన్యాన గంజాం టెన్నిస్ టూర్నమెంట్లు ఇక్కడి యూనియన్ క్లబ్ కోర్టుల్లో జనవరి 1 ఖరారువారం లో జరుగనున్నవి. సింగిల్స్, డబుల్స్ పోటీలలో పాల్గొనగోరువారు జనవరి 9వ తేదీలోగా తమ దరఖాస్తులు పంపవలసి ఉన్నది.

ఈ ఏడాది జరిగిన గజాం టెన్నిస్ టూర్నమెంట్లలో సింగిల్స్ ఛాంపియన్ షిప్‌ను వి. ప్రకాష్ (ఏలూరు), డబుల్స్ ఛాంపియన్ షిప్‌ను వి. ప్రకాష్ (ఏలూరు). హుస్సేన్ అలీ (విజయనగరం) గెలుపొందారు.

గుంటూరు క్రికెట్ పోటీ

గుంటూరు, డిసెంబరు 15: ఇక్కడి రవ్వజీ ట్రోఫీ మైదానంలో నిన్న జరిగిన క్రికెట్ పోటీలో గోపీజట్టు 100 పరుగుల తేడాతో వాలిచెర్ల జట్టును ఓడించినది.

స్కోరు వివరాలు:

గోపీజట్టు—172 (వెంకటేశ్వర్లు 39, కిషోరి 40, పి. రాముడు 14; కె. వేణు 24 పరుగులకు ఆరు, వి. రమేష్ కుమార్ 36 పరుగులకు చెరొకటి.)

వాలిచెర్ల జట్టు—52 (టి. ఎస్. ఆర్. 18; కె. ఉమామహేశ్వరరావు తొమ్మిది పరుగులకు మూడు, పి. రాముడు పది పరుగులకు రెండు.)

(స్వ. వి.)

హసన్ అలీ ఆధిక్యం

చతురంగం జాతీయ పోటీలలో మహ్మెస్కర్ పై ఘనవిజయం

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ఇక్కడ సాగుతున్న చతురంగం ఛాంపియన్‌షిప్ పోటీలు నాలుగవ రౌండులో నేడు హైదరాబాదు ప్రతినిధి హసన్ అలీ గొప్పగా ఆడి వి. పి. మహ్మెస్కర్‌ను ఓడించారు. నే

ఏప్రిల్‌లో అగ్రనాయక సభ: పారిస్ సమావేశంలో నిర్ణయం

క్రుశ్చేవ్‌కు పంపే లేఖపై ఏకాభిప్రాయం

జర్మనీ, నిరాయుధీకరణ సమస్యలు చర్చించే సూచన

పారిస్, డిసెంబర్ 19: పాశ్చాత్య రాజ్యాల అధినాయక సమావేశానికి సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్‌ను ఆహ్వానిస్తూ వ్రాసే లేఖ స్వరూపంపై పాశ్చాత్య అగ్రరాజ్యత్రయం అగ్రనాయకుల మధ్య ఏకాభిప్రాయం పొసగినట్లు వారికి సన్నిహితులైనవర్గాలు శనిరాత్రి తెలియజేసినవి.

పాశ్చాత్య అగ్రరాజ్య చతుష్టయం సమావేశాలు నేడు రెండు పర్యాయాలు జరిగినవి. ప్రాక్పశ్చిమ రాజ్యాల సమావేశం ఏప్రిల్‌లో జరపాలని నిర్ణయించారని తెలుస్తున్నది. అయితే ఖచ్చితంగా తేదీగాని స్థలంగాని తేలలేదు. జెనీవాలో ఏప్రిల్ 25 వ తేదీన ఆ సమావేశం నిర్వహించేందుకు శ్రీ క్రుశ్చేవ్ ఈవరకే తన సమ్మతి మాచించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

శ్రీ క్రుశ్చేవ్‌కు పంపవలసిన లేఖ ముసాయిదా రేపు తీర్చుకు కొలవని పొసువారంనాడు యిక్కడి పాశ్చాత్య అగ్రరాజ్య చతుష్టయం సమావేశం సమాప్తమయ్యేలోగా దానిని సోవియెట్ ప్రధానికి అందజెయ్యగలమని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి అండ్రూ హెడ్డింగ్ అన్నారు.

"పాశ్చాత్య అధినాయక సమావేశంలో ప్రస్తావించదగు ప్రధానాంశాలపై పాశ్చాత్య రాజ్యాల నాయకులు ఒక నిర్ణయానికి వచ్చారు. నిరాయుధీకరణ టెక్నిక్‌తోసహా జర్మనీ సమస్య, పాశ్చాత్య రాజ్యాలమధ్య సంబంధాలు ఈ అంశాలలో వున్నవి" అని కూడా ఆయన తెలియజేశారు.

క్రుశ్చేవ్ కొత్త లేఖ

పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ డాక్టర్ కొన్రాడ్ అడెనోవర్ చర్చలకు గాను యిక్కడ వుండగా పశ్చిమ జర్మనీ అధినేతకు శ్రీ క్రుశ్చేవ్ కొత్తగా వ్రాసిన ఒక లేఖ పాఠాన్ని సోవియెట్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది. అణాయుధాలను త్యజించి, రష్యాతో శాంతి ఒడంబడిక చేసుకోవలసిందిగా శ్రీ క్రుశ్చేవ్ ఆ లేఖలో సూచించారు.

పారిస్ చర్చలలో పశ్చిమ జర్మనీని అపఖ్యాతి పాలు చేసే సరుదుద్దేశంతో రష్యా ఆ లేఖ వ్రాసిందని పశ్చిమ జర్మన్ ప్రతినిధి వర్గానికి సంబంధించిన వారన్నారు.

ఐక్-డిగాల్ చర్చలు

ప్రాక్పశ్చిమ రాజ్యాల అగ్రనాయక సమావేశంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యాలు—అనగా 1955 లో జెనీవాలో జరిగిన అగ్రనాయక సమావేశంలో పాల్గొన్న వారే—పాల్గొనవలసిన అని తెలుస్తున్నది.

అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్ ఫ్రాన్స్, అమెరికాల ఒప్పందాలపై 55 నిమిషాలు సేపు చర్చించారు. దాపరికం లేకుండాను, మైత్రీపూర్వకంగాను చర్చలు జరిగినట్టు ఐక్యరాజ్య సమితిలో అల్జీరియా తీర్మానంపట్ల అమెరికా అవలంబించిన వైఖరి గురించి, అట్లాంటిక్ రక్షణ వ్యవస్థలో ఏకీకృత తను పెంపొందించడం గురించి వారు సంభాషించినట్లు అమెరికా అధ్యక్షుని కార్యాలయ ప్రతినిధి ఒకరన్నారు.

బడుగు దేశాలకు సహాయం

అట్లాంటిక్ సంస్థ ప్రణాళికలో ముఖ్యభాగం

పారిస్, డిసెంబర్ 19: ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ వచ్చే పదేళ్ళ సంవత్సరాలను నిర్ణయించుకోవలసిన కార్య పథకంలో వెనుకబడిన దేశాలకు పాశ్చాత్య రాజ్యాలు చెయ్యవలసిన సహాయం ప్రధానాంశంకావాలని రక్షణసంస్థ సభ్యత్వ రాజ్యాలలో అత్యధికభాగం సందని పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ డాక్టర్ అడెనోవర్‌కు సోవియెట్ ప్రధాని శ్రీ నికితా క్రుశ్చేవ్ ఒక లేఖ వ్రాశారు. శాంతిరక్షణకు ఇదే శ్రేష్ఠమైన మార్గమనికూడా ఆయన పేర్కొన్నారు. లేఖపాఠం నేడక్కడ ప్రచురితమైంది.

ప్రతిరాజనీతిజ్ఞుని త్యాగం నిరాయుధీకరణకావలసిన సూచినూ ఆగస్టు 27 వ తేదీన డాక్టర్ అడెనోవర్ వ్రాసిన లేఖకు సమాధానమిస్తూ శ్రీ క్రుశ్చేవ్ పైవిధంగా పేర్కొన్నారు.

సోవియెట్ విదేశాంగశాఖ కార్యాలయంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ క్రుశ్చేవ్ లేఖను చదివి వినిపించారు.

"శాంతియుత సహజీవనం విషయంలో సోవియెట్ యూనియన్ అభ్యర్థిస్తోన్నదనే అభిప్రాయం మీ లేఖవల్ల కలుగుతున్నది. అందుచేత రష్యా జర్మనీలమధ్య విభేదాలు అంతిమొందించడానికి విశ్వాసమూ, సహకారము వృద్ధి పొందడానికి అవకాశాలు కలవని ఆశిస్తున్నాను" అనికూడా రష్యా ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు.

భారత్‌లో ఐక్ పర్యటన ప్రభావం

భారతదేశానికి శ్రీ ఐసెన్‌హోవర్ జరిపిన పర్యటన పరిణామాలను యూరప్ నాయకులు శ్రద్ధగా తిలకిస్తున్నారు. భారతదేశ రాజకీయాలలోను పొరపాటేమన్న విషయం, ఏ రక్షణ సంస్థలో చైనా భారతదేశాన్ని చేర్చివేయడానికి అమెరికా యిక ప్రయత్నించదు లేదనే జగద్విదితం కావడంగురించి. వీటి ఫలితాలు గురించి ఐరోపా నాయకులు మరింత శ్రద్ధగా ఆలోచిస్తున్నారు. ఐరోపా రక్షణగురించే కాక ఆసియా, ఆఫ్రికాలపట్ల దృష్టిని మరల్చుతున్నారన్నమాట.

పాశ్చాత్య రాజ్యాల సహాయం ఏయా పంథాలలో వుండవలెనన్నది యింకా తేలలేదు. అట్లాంటిక్ రక్షణసంస్థ పరంగా ఆర్థికసహాయం మళ్ళించ ప్రయత్నించడం మాత్రం తగదని అనుకొంటున్నారు.

తూర్పు ఆసియాలో పాశ్చాత్య రాజ్యాల ప్రతిపత్తి పెరిగినదని, టిబెట్, లావోస్, క్వెమాయ్ భారతలలో కమ్యూనిస్టుల చర్యలు మిగిలిన ఆసియా రాజ్యాలకు కమ్యూనిస్టు ప్రమాదంగురించి కనువిప్పు కలిగించినవని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్ మంత్రిమండలి సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

డిగాల్ అభ్యర్థన

ప్రపంచ సమస్యలపై జరిగే సమావేశాలలో ఫ్రాన్సుకు బ్రిటన్‌తో సమానమైన ప్రతిపత్తి యివ్వవలెనని ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్ అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్‌కు నేడు స్పష్టం చేసినట్లు తెలియవచ్చింది. 1958 నించి అనుసరిస్తున్న తన ఈ వైఖరిలో మార్పువుండదని, అయితే ఫ్రాన్సు. అమెరికాల మధ్య విభేదాలను తొలగించుటకు ప్రతిపాదనలు చెయ్యవలసిందిగా ఐక్‌ను గట్టిగా కోరెంగుకిది సమయంకాదని డిగాల్ అభిప్రాయపడుతున్నారు.

ప్రాక్పశ్చిమ రాజ్యాల అగ్రనాయక సమావేశం చర్చనీయాంశాలపై ఏకాభిప్రాయం పొసగడం ప్రస్తుత పరిస్థితులలో అన్నింటికన్నా ముఖ్యవిషయమని ఆయన అభిప్రాయ పడుతున్నారు.

అడెనోవర్‌కు క్రుశ్చేవ్ లేఖ వివరాలు

మాస్కో, డిసెంబరు 19: అణ్వస్త్రాలను విసర్జించి సోవియెట్ యూనియన్‌తో శాంతి ఒడంబడిక చేసుకోవలసిందిగా ప్రభుత్వం ఇంకా నిర్ణయంజరపలేదని పంత్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ద్విసభ్య నియోజకవర్గాల రద్దు విషయమై ప్రభుత్వం ఇంకా ఏలాంటి నిర్ణయానికిరాలేదని పార్లమెంటు దేశాంగ వ్యవహారాల సలహాసంఘ సమావేశంలో నేడు దేశాంగశాఖ మంత్రి పండిత గోవిందవల్లభ్ పంత్ వివరించినట్లు తెలుస్తున్నది.

సలహా సంఘ సభ్యులు నేటి సమావేశంలో ఏకసభ్య నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఇమాంతో సమాలోచనలు జరిపినట్లు పండిత పంత్ చెప్పారు. ఏకసభ్య నియోజకవర్గాల ఏర్పాటుపట్ల వారు సుముఖంగా ఉన్నారు. అయినా ఇరుమిశ్రంగా తమ అభిప్రాయాలు వెలిబుచ్చేయుంగు ఈ సమస్యను జాగ్రత్తగా పరిశీలించ గోరుతున్నట్లు ముఖ్యమంత్రులు చెప్పారు. ప్రజా ప్రాతినిధ్యం చట్టం సవరణ ప్రతిపాదించే సమయంలో దీనిని పరిశీలించి నిర్ణయం జరపడం అవుతుందని పండిత పంత్ సూచించినట్లు తెలుస్తున్నది.

విద్యార్థి వేతనాలు

ఇక విద్యార్థి వేతనాలు మంజూరు చేసే ఖర్చు అమలును వికేంద్రీకరించడం జరిగినదని పండితపంత్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంనుంచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రత్యేక మంజూరు చేస్తుంది. విద్యార్థి వేతనాలు మంజూరుచేసే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉన్నదని ఆయన వివరించారు.

రైలుబండ్లలో నేరాలు

రైల్వేలలో నేరాలు ఇటీవల పెరిగినందుకు సభ్యులవలెనే తానుకూడా ఆందోళన చెందుతున్నట్లు పండితపంత్ చెప్పారట. అయితే కేవలం అధికారిత్యా జరిపే చర్యలవల్లనే ఈ సమస్య పరిష్కరించడం సాధ్యం కాదని, ఇందుకు ప్రజాసహకారం అత్యంతావశ్యకమని ఆయన అన్నారట.

ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులకు లేఖలుపంపి, రైల్వేలలో దొంగతనాలు హత్యలు అధికం కావడాన్ని వారి దృష్టికి తెచ్చినట్లు పండితపంత్ చెప్పారట. ముఖ్యంగా ఆయాప్రాంతాలలో ముఖ్యమంత్రులు అందరిని నిఘాలో ఉంచమని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగినది. ఈ సమస్య పరిష్కరించడానికి రైల్వే అధికారులు జరిపిన చర్యలను కూడా పండితపంత్ వివరించారు.

గోదావరిపై నదికి రెగ్యులేటర్ నిర్మాణం

రెవెన్యూబోర్డు పరిశీలన: శాసనసభలో మంత్రి వెల్లడి

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, డిసెంబరు 19: ధవళేశ్వరంవద్ద సుమారు 10 కోట్ల 90 లక్షల ఖర్చుతో రెగ్యులేటరు నిర్మించే అలోచన వున్నదని, దీనికి సంబంధించిన ఆర్థిక పరిపాలనాది విషయాలను రెవెన్యూబోర్డు పరిశీలిస్తోందని మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు శాసనసభలో శ్రీ భట్టం శ్రీరామమూర్తికి తెలియజేశారు.

శ్రీ మాదంగి సత్యనారాయణరాజు అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ రెగ్యులేటరు తృతీయప్రణాళికా కాలం ఆఖరుదాకా నిర్మాణం జరుగకపోవచ్చునని సూచించారు. అంచనాలు, పథకాలు గురించిన వివరాలను రెవెన్యూబోర్డు పరిశీలిస్తోందని చెప్పారు. అయితే ధవళేశ్వరంవద్ద గోదావరి సగటట్ట తలుపుల ఎత్తు 8 నుంచి 6 అడుగులకు పెంచేపని మాత్రం ప్రజలు ఋణాలు ఇవ్వడం జరగగానే ప్రారంభమవుతుందని వివరించారు. ఈ పనికి గాను 272 లక్షలవుతుందని, ఈ ఏడాది బడ్జెటులో ఇందుకు సాంధ్యంగా గాను 100 కేటాయించామని తెలిపారు.

నెహ్రూకు క్రుశ్చేవ్ లేఖ

(1 వ పేజీ తరువాయి)

పరిష్కారానికి శ్రీ నెహ్రూ చేసిన ప్రతిపాదనలను నిరాకరిస్తూనే, భారత భూభాగాలపై పాదేశిక మైన హక్కులను గురించి చైనాగట్టపట్టుపట్టగలదనే సూచనలు మాత్రం స్పష్టంగా కొనసాగుతున్నాయి. అంగుళల్లనే రష్యా తివభావాలను పరోక్షంగా తిరస్కారిస్తూ ప్రతినిధి చేతి చెప్పించింది.

బ్రిటిష్ పత్రికల వ్యాఖ్యానం

లండన్, డిసెంబరు 20: "ప్రపంచంలోని నేటి పరిస్థితులనుబట్టి ఈనాడు దౌత్యసంబంధాలలో చైనా చేయికింగు అయింది. ఒకవైపున అమెరికా భారతదేశాలమధ్య సన్నిహితత్వం పెరుగుతున్నదికాని, దానికి ప్రత్యామ్నాయంగా రష్యాతో తనకు పూర్తి సన్నిహితత్వం కొనసాగడం లేదు. కనక శ్రీ నెహ్రూతో ఏదో ఒక రాజీకి చైనా ప్రయత్నించక తప్పదు: అంగుళ వ్యతిరేకత్వే అమెరికా, రష్యాల కలయికి మరింత బలపడుతుంది" అని "డైలీ టెలిగ్రాఫ్" పత్రిక నేడు సంపాదకీయం వ్రాసింది. చైనా ప్రధాని, భారత ప్రధాని శ్రీ నెహ్రూకు వ్రాసిన తొలిలేఖ ధోరణిలోను, ఇప్పుడు వ్రాసిన రెండవలేఖ ధోరణిలోనువున్న మార్పు "నిత్యశంకితులకు" కూడా స్పష్టంగా కనబడగలదన్నారు.

ప్రధానుల సమావేశానికి చైనా చేసిన ప్రతిపాదనలో "ముందుగా దెబ్బలాట్టు, ఆ తరువాత చర్చలకు సిద్ధపడు" అనే గురుక్రమణదాగుల తత్వం పూర్తిగా కొనసాగుతున్నదని కూడా ఈ పత్రిక వ్యాఖ్యానించింది. ఏమైనప్పటికి, అంతర్జాతీయ పరిస్థితులవల్ల చైనాలో రాజీ ధోరణి కనిపిస్తున్నదన్నది.

భారతదేశానికి వాయువ్యదిశకు వున్న (లడాక్ లోని) మందు కప్పబడి వున్న హిమనూలయ పానుపులు కోసం బెట్టుపోటే, ఈశాన్య కొసనున్న పారదంతి మైన ప్రాంతాలలో చిక్కులు కొని తెచ్చుకోగలదన్న బెదిరింపు చైనా ప్రధాని లేఖలో స్పష్టంగా వుంది. మొదటిమాట శ్రీ నెహ్రూను మరొక పక్క చైనా ప్రధాని బుట్టలో పెట్టాడు అని "న్యూస్ క్రానికల్" పత్రిక వ్రాసింది. అయినా ఇందుకు భారతదేశం జంకి లొంగిపోవడమనేది జరగదన్నది.

దేశంయొక్క సుగుణాలకే విలువ, విస్తీర్ణానికి కాదు

స్వీడన్‌పట్ల భారత గౌరవం: నెహ్రూ వివరణ: ప్రధాని ఎర్లాండర్ గౌరవార్థం విందు

న్యూఢిల్లీ, డిసెంబరు 19: కొద్ది రోజుల క్రిందట ఒక గొప్పదేశం యొక్క అధినేతకు ఎంతో సుహృద్భావంతో భారతదేశం స్వాగతం చెప్పింది. ఇప్పుడు స్వీడిష్ ప్రధాన మంత్రిని ఆహ్వానించటానికి ఒకవిధంగ ఆనందంగా ఉంది. అమెరికాతోగానీ భారతదేశంతోగానీ పోలిస్తే మీ దేశం అంతా పెద్దదికాదు. అయినా ఒక దేశం యొక్క పెద్దతనానికి కొలమండా అజాతియొక్క తిరిగిన సుగుణాలకు మాత్రమే విలువ ఇవ్వడంలో మేమాడో అభ్యసించి ఉన్నాము. ఆసుగుణ సంపత్తి మీ దేశానికి చాలా ఉన్నట్లు కనిపిస్తుంది. అని స్వీడిష్ ప్రధాని శ్రీ తాగె ఎర్లాండర్ గౌరవార్థం నేటి రాత్రి ఇక్కడ ఏర్పాటైన విందులో మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

ఏ సైనిక కూటమితోను పొత్తులేని స్వతంత్ర విధానాన్ని స్వీడన్ అనుసరిస్తున్నదనీ ఆ పంథా భారతదేశానికి ప్రియమైనదనీ చెప్పుతూ దాని నే తాము పృథంగా అనుసరించటానికి యత్నిస్తున్నట్లు శ్రీ నెహ్రూ తెలిపారు. దీనిని తటస్థవిధానం అనటం తప్పన్నారు.

స్వీడన్ ఉదాహరణ నుంచి అనేక సంగతులు నేర్చుకోటానికి భారతదేశం ప్రయత్నించిందనీ ముఖ్యంగా ఆదేశం సాంఘిక ప్రజామాన్యం నెలకొన్న పద్ధతి తమను ఆకర్షించిందనీ ప్రధాని చెప్పారు.

తిరుగు జరిగిన సత్కారానికి సమాధానం చెబుతూ; ప్రపంచ వ్యవహారాలలో కీలక స్థానంలో ఉండటాన్ని బట్టి భారతదేశం నిర్వహించవలసిన ప్రముఖ పాత్రను స్వీడన్ ప్రజలు గ్రహించారని స్వీడిష్ ప్రధాని శ్రీ ఎర్లాండర్ తెలియజేశారు. సమితిలో పలగానీ, సలుపలగానీ అంతర్జాతీయ సమస్యలపట్ల భారతదేశం అనుసరిస్తున్న విధానం తెగుచుగా తమ పంథాను పోలివుంటున్నదన్నారు. తమ దేశంకంటె భారతదేశానికి ఉన్న బలము, పలుకుబడి ఎక్కువ కాబట్టి భారతదేశం మాటలను, చేతలను ఎక్కువ ఆసక్తితో గమనించటం సహజమని శ్రీ ఎర్లాండ్ చెప్పారు.

రాష్ట్రపతితో గోష్ఠి

స్వీడన్ ప్రధాని శ్రీ తాగె ఎర్లాండర్, రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌ను, ప్రధాని శ్రీ నెహ్రూను నేడు సత్కరించారు.

ప్రధానులు ఉభయులు ఒకగంట సేపు మాట్లాడుకున్నారు.

ద్విసభ్య నియోజక వర్గాల రద్దు

పార్లమెంటు సలహాసంఘ సభ్యుల ఆనుకూల్యం

ప్రభుత్వం ఇంకా నిర్ణయంజరపలేదని పంత్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ద్విసభ్య నియోజకవర్గాల రద్దు విషయమై ప్రభుత్వం ఇంకా ఏలాంటి నిర్ణయానికిరాలేదని పార్లమెంటు దేశాంగ వ్యవహారాల సలహాసంఘ సమావేశంలో నేడు దేశాంగశాఖ మంత్రి పండిత గోవిందవల్లభ్ పంత్ వివరించినట్లు తెలుస్తున్నది.

సలహా సంఘ సభ్యులు నేటి సమావేశంలో ఏకసభ్య నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలుస్తున్నది.

ఈ విషయమై రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఇమాంతో సమాలోచనలు జరిపినట్లు పండిత పంత్ చెప్పారు. ఏకసభ్య నియోజకవర్గాల ఏర్పాటుపట్ల వారు సుముఖంగా ఉన్నారు. అయినా ఇరుమిశ్రంగా తమ అభిప్రాయాలు వెలిబుచ్చేయుంగు ఈ సమస్యను జాగ్రత్తగా పరిశీలించ గోరుతున్నట్లు ముఖ్యమంత్రులు చెప్పారు. ప్రజా ప్రాతినిధ్యం చట్టం సవరణ ప్రతిపాదించే సమయంలో దీనిని పరిశీలించి నిర్ణయం జరపడం అవుతుందని పండిత పంత్ సూచించినట్లు తెలుస్తున్నది.

విద్యార్థి వేతనాలు

ఇక విద్యార్థి వేతనాలు మంజూరు చేసే ఖర్చు అమలును వికేంద్రీకరించడం జరిగినదని పండితపంత్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంనుంచి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రత్యేక మంజూరు చేస్తుంది. విద్యార్థి వేతనాలు మంజూరుచేసే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపైనే ఉన్నదని ఆయన వివరించారు.

రైలుబండ్లలో నేరాలు

రైల్వేలలో నేరాలు ఇటీవల పెరిగినందుకు సభ్యులవలెనే తానుకూడా ఆందోళన చెందుతున్నట్లు పండితపంత్ చెప్పారట. అయితే కేవలం అధికారిత్యా జరిపే చర్యలవల్లనే ఈ సమస్య పరిష్కరించడం సాధ్యం కాదని, ఇందుకు ప్రజాసహకారం అత్యంతావశ్యకమని ఆయన అన్నారట.

ఈ సందర్భంలో కేంద్రప్రభుత్వం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులకు లేఖలుపంపి, రైల్వేలలో దొంగతనాలు హత్యలు అధికం కావడాన్ని వారి దృష్టికి తెచ్చినట్లు పండితపంత్ చెప్పారట. ముఖ్యంగా ఆయాప్రాంతాలలో ముఖ్యమంత్రులు అందరిని నిఘాలో ఉంచమని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగినది. ఈ సమస్య పరిష్కరించడానికి రైల్వే అధికారులు జరిపిన చర్యలను కూడా పండితపంత్ వివరించారు.

సంపూర్ణ రామేశ్వర యాత్ర
3-1-60 నుండి ప్రారంభము.
శ్రీరంగంలో ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారదర్శన మహాభాగ్యం
46 క్షేత్రములు రూ. 125/-
వివరాలకు: సీతారాం యాత్రా స్పెషల్ తిరుపతి - చిత్తూరుజిల్లా.

డాక్టర్ డిగ్రీ పొందండి!
ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టులో ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీకు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్ పెక్టస్‌కు వ్రాయండి.
Indian Homoeopathic College, (AM) Jullundur City.

ఆర్యన్
మీపళ్లకు తగిన ఆకారములోఉన్నది
మీ పళ్ల రక్షణను సరియైన ఆకారముగల ఒక ఆర్యన్ బ్రష్‌కి దాస్తే అది అన్ని పళ్లనూ అన్ని వైపులా పూర్తిగా శుభ్రపరుస్తుందని మీరు ధైర్యముగా తిండవచ్చును.
స్టాండర్డ్ మరియు పిల్లలసైజులలో దొరకుతోంది. డీలక్స్ రకములవి కూడ ప్లాస్టిక్ పెట్టెలో లభిస్తున్నాయి.
చాల బాగా శుభ్రపరుస్తుంది, చాలకాలము మన్నుతుంది.
Aryan
పళ్ళు మరుగు లాగా పట్టాలంటే ఎల్లప్పుడూ ఆర్యన్ షేవింగ్ బ్రష్‌నే వాడండి

పెన్నుల ప్రపంచంలో ఒక రత్నం-పైలట్
కెమీ-గోల్డ్ క్యాప్
సొగసైన ఆకారం
గట్టిగా పట్టుకునే అందమైన క్లిప్
చిరకాలం నిలిచి ఉండే బంగారు పూత
అనేకరంగులలో దొరుకుతుంది
'గ్రిప్ టైట్' రింగ్
ఎటువంటి కాగితం మీదనైనా నిర్దుష్టంగా వ్రాసే పేరుబడ్డ పైలట్ పాళి.
ధర రు. 10.00
బంగారు పాళీతో రు 15.00
ఇతర రకాల పైలట్ పెన్నులు కూడ దొరుకుతాయి.
TRADE MARK
పైలట్ పెన్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 'కెథోలిక్ సెంటర్' అర్మీనియన్ వీధి, మద్రాసు-1.
ఫ్యాక్టరీ & రిజిస్టర్డ్ ఆఫీసు: పోలాల్ పోస్టు, రెడ్‌హిల్స్, చెంగల్పట్టు జిల్లా
బ్రాంచీలు: 343, అబ్దుల్ రహమాన్ వీధి, బొంబాయి-3 9, చౌరింగి రోడ్డు, కలకత్తా-13
8-బి, జిందాల్ ట్రస్ట్ బిల్డింగ్, అసఫ్ అలీరోడ్డు, న్యూఢిల్లీ
అమ్మకము సర్వీసు చేయువారు: మెసర్సు జెమ్ & కంపెనీ.
పెర్‌స్పెషలిస్టిస్, 825-26 ఎన్. ఎస్. సి. బోస్‌రోడ్, మద్రాసు-1.

వినయము
వేగము
సామర్థ్యము
అదే
బర్మా-షెల్ సేవ!
BURMAH-SHELL

ఎందుకు బాధపడుతారు?
శీఘ్ర ఉపశమనానికి
బి.ఐ. కాఫ్ సిరప్ వాడండి
తెరలు తెరలుగా దగ్గు రాకుండా చేసి, గొంతులోని గురగుర బాపి దగ్గు వచ్చే స్థానాన్నే బాగుచేస్తుంది.
BIL
బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ లిమిటెడ్
ఆంధ్రకు డిపోహోల్డర్లు: నాత్ ఇండియా కెమికల్ & బయోలాజికల్ ఏజన్సీస్, మెయిన్ బజార్, విజయవాడ.
మద్రాసుకు డిపోహోల్డర్లు: మహేంద్ర & కో, సైనప్పనాయక్ వీధి, మద్రాసు-3.

మీరు తెలుసుకోవటం మంచిది



దాంపత్య సుఖాలు అనుభవించుచు కూడ, అపరిమిత సంతానులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకొనడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు, కనిపెట్టిన, పరీక్షించిన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, సుఖ ప్రసవానికి గర్భిణీ స్త్రీలు మంచిగా తీసుకొనవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చు లేకుండా పెంచే మార్గాలు. అవుపరిమితబోట్ల బొమ్మలతో పాటు ఎ. ఎస్. మూర్తి. యం. ఏ. వారి 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంవత్సరాల అనుభవం ఉపయోగించి వ్రాసిన పుస్తకం. వెల రు. 3.50 పోస్టుఖర్చులు ఉచితం. మీరు & విజయకుమార్, 88. పీటర్సుగోడ్డు, మద్రాసు.14 కు ఉత్తరం వ్రాసి మీకు కూడ ఒక పుస్తకం వెంటనే వి. పి. పోస్టుద్వారా పంపగలరు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ పరిధిలోని సర్వసమస్యలు రింపగలదన్నీ మీకు తెలుసుకొనగోరినట్లయిన నేడు లోపు కాగ్జు పైన మీకు యిష్టమైన పువ్వు పేరు పేర్కొనుచూ మీకు వ్రాయగలరు. ఇక వివరములున్నూ, మీ పరిధిలోని చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య సిద్ధాంతం మూలముగా మీకు, సలహా, మీకు కాగ్జువ్రాసిన నేడే లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములలో మీకు సహాయము కలుగుటకూ, ఆరోగ్యం విషయంలో మంచి చెడ్డలు, సూచనలు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధిని క్షేమములు, లాటరీ, అకస్మాత్తు విద్యాలాభము మొదలగు వానినివరించి స్పష్టముగా మీ పూర్వజన్మ వివరాలు. 1-4-0 లకు మాత్రము వి.పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం) దేవుడ్ప్రకాశాయి లేకపోవ్వు యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలరు. నిదర్శనములు మీ పూర్వీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకమువాపసు. ఒక సారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (AP-3) Jullundur City.

దక్షిణ రైల్వే, నోటీసు.

దక్షిణ రైల్వేవారు, సికింద్రాబాదు పయిర్ - తిరుమల్గిరి పయిర్ మధ్య, దక్షిణ రైల్వేమీద రైల్వేస్టేషనులు నుండియు మరియు యీస్టేషనులలోగాను, వీరి ప్రభుత్వరైల్వేమీద స్టేషనులకు యిరుమార్గముల రాకపోకలు చేయు ప్రయాణీకుల చేరవేయుటకు, వడుపు ఫ్రేరీ సర్వీసు, 1959 అక్టోబరు 1 వ తేదీ నుండి, యిదివరకువలె వారమునకు ఆరుదినములు నడుపుటకు బదులు, వారమునకు, అటు నుండి మూడుసార్లు, ఇటునుండి మూడుసార్లు చొప్పున నడుపబడును. ఫనుస్టేడి పయగు సుండి మంగళ, గురు, శనివారములలోను, తిరుమల్గిరి పయగు సుండి, ఆది, బుధ, శుక్రవారములలోను, యీ ఫ్రేరీ సర్వీసు బయలు దేరును.

ఫనుస్టేడికి మాత్రము ప్రతిదినము యిరువైపుల రైళ్లు రాకపోకలు చేయగలవు. అయితే, ఫనుస్టేడి నుండి, సోమ, మంగళ, గురు, శనివారములలో బయలు దేరు నెం. 103 పాసెంజరు మెయిల్, నెం. 166. 108 పాసెంజరు రైళ్లు మాత్రము ధనుస్టేడి మీదుగా నడుపబడవు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

టెండరు నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా, ఇండేవలి పంచాయితీకి ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకుగాను ది 30-12-59 నేడి సాయి 4 గంటల వరకు పంచాయితీ ఆఫీసువారు శ్రీ ఎగ్జిక్యూటివు ఆఫీసర్ గారిచేగాని వారిచే నియమింపబడిన మరి యొకవిధముగాని వీలు చేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరుఫారం ఖరీదు రు. 1.00 టెండర్లు అసే రోజున సాయి 4-30 గంటలకు తెరవబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

పని వివరము	ఎస్టిమేట్ మొత్తం	చెలించవలసిన ధరావతు
	రు.	రు.
1. లంకమూలపల్లెలో ఒక లెట్రిన్ కట్టుట	2400/-	140/-
2. చాకలివిధి రిపేరులు చేయుట	950/-	50/-
3. ఉప్పుగూడెం ధి రిపేరులు చేయుట	950/-	50/-
4. తూడిగపల్లి వీధి రిపేరులు చేయుట	1300/-	65/-
5. కోమారివారివీధి మెయిన్ సెన్సు	1100/-	55/-
6. కేమారివారివీధి రబ్బిష్ ఫారం చేయుట	650/-	35/-

ఇండేవలి, 14-12-59 } (సం) లంకభాస్కర రామమూర్తి, ఎగ్జిక్యూటివు ఆఫీసరు, ఇండేవలి పంచాయితి.

విట్‌కాప్

నెం. 67

నెం. 255



నెం. 104

సాడిల్స్

భారతీయ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేకంగా విట్‌కాప్ బైసికిల్ సాడిల్స్ తయారుచేయబడినవి. హాయిగా వుంటాయి. శాశ్వతంగా మసగలవు.

SEN-RALECH Products

సెన్-రాలె

SRWC-1 TR.

ఇంటి పనులను సులభము చేయుటకు

Kleertone క్లియర్‌టోన్

ఎలెక్ట్రిక్ కెటిల్ మరియు యిస్త్రీపెట్టె



ఇవిగో. యింకో రెండు నాణ్యమైన క్లియర్‌టోన్ తయారులు. అవి యింటి పనులను సులభము మరియు ఆనందకరము చేస్తాయి. మీ దగ్గరలోనున్న క్లియర్‌టోన్ లేక నేషనల్-ఎక్కో వ్యాపారివద్ద వాటిని నేడే చూడండి.

'క్లియర్‌టోన్' తయారులలో కొన్ని: ఇండ్లో వాడుకొనే విద్యుత్ ఉపకరణములు. వంటకు వాడే సాధనములు. వంటిల్లు మరియు కేంటీను పరికరములు. ల్యాంపులు. ఫ్లోరెసెంట్ ట్యూబులు మరియు ఉపకరణములు. షేవ్ లైట్లు మరియు ఉపకరణములు. లౌడ్‌స్పీకరు పిన్నములు. రేడియో భాగములు మరియు ఉపకరణములు. స్టీలు మడత కుర్చీలు మరియు పేకాటబల్లలు మరియు విద్యుత్ గడియారములు.

క్లియర్‌టోన్ ఎలెక్ట్రిక్ కెటిల్: కి పైంటులు పడుతుంది. ఎసి/డిసి కరెంటుమీద పనిచేస్తుంది. దిల్లమైనది మరియు నమ్మకమైనది. ధ. 40.00 నెట్*

క్లియర్‌టోన్ యిస్త్రీ పెట్టె: ఎసి/డిసి కరెంటుమీద పనిచేస్తుంది. బరువు 7 పౌనుల మాత్రమే. లాగా మన్నుతుంది. ప్రోమియమ్ ఫ్రేజరీ ధ. 17.50 నెట్* త్రాపు లేకుండా

* నానిక పన్నులు అదనము

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్

ఒపేరా హౌస్, బొంబాయి 4 • 3, మదన్ స్ట్రీట్, కలకత్తా 13 • ఫ్రేజర్ రోడ్, పాట్నా 1/18, మౌంట్ రోడ్, మద్రాసు • 38/79, సిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, బెంగుళూరు • గోధ్దియా కాంపౌండ్, రాందాస్ చౌక్, ఢిల్లీ • రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు

GRA. 7353

పట్టాభి మృతివల్ల ఏర్పడిన కొరత సులభంగా తీరదు

అఖిలభారత కాంగ్రెస్ సంతాపం

న్యూఢిల్లీ, డిసెంబరు 18: డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్య మృతికి అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం నాలాగ్రామాలు, సంతాపము ప్రకటించినది. ప్రకటనలో ఇట్లా వుంది: "కాంగ్రెసుతో డా॥ సీతారామయ్యగారికి చిరకాల సన్నిహిత సంబంధం ఉన్నది. 1948-49 లో వారు కాంగ్రెసు అధ్యక్షులు. అఖిలభారత సంస్థానప్రజా మహాసభతో వారికి సన్నిహితసంబంధం ఉన్నది. సంస్థానాల స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖపాత్ర నిర్వహించారు. అనేక హోదాలలో దేశసేవ చేశారు. చిన్నతనంనుంచి దేశ స్వాతంత్ర్యంకోసం కృషి చేశారు. స్వాతంత్ర్యసమరయోధుడికాక గొప్ప రచయిత, జిజ్ఞాసువూ కూడా. వారి మృతికారణంగా దేశ రాజకీయాలలో యేర్పడిన కొరతినుండి తీర్చలేనంత అంతి సులభంకాదు. వారి కుటుంబానికి అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం హృదయపూర్వక సానుభూతి తెలియజేస్తోంది."

శ్రీ మేథీ సంతాపం

గౌహతి, డిసెంబరు 18: డాక్టరు పట్టాభి మృతికి మదరాసు గవర్నరు శ్రీ ప్రభుదాసు మేథీ సంతాపం ప్రకటించారు. పట్టాభి గారి కుమారుడు శ్రీ వెంకటరత్నంగారికి సానుభూతి సందేశం పంపించారు. అందులో ఇట్లా వున్నది: "మీ తండ్రిగారు డా॥ బి. సీతారామయ్య మరణించారని విని చాలా విచారపడ్డాను. అనేక హోదాలలో మధ్యప్రదేశ్ గవర్నరుగా పనిచేసి సహా—దేశసేవ చేసి వారు పెద్దన్నకగన్నారు. వారి మరణం కారణంగా ఒక గొప్ప చరిత్ర కొనసాగిన రాజకీయ వేత్తనూ కోల్పోయినాము, వారి ఆత్మకు శాంతి కలుగుగాక!"

డాకరు గోపాలరెడ్డి సంతాపం

న్యూఢిల్లీ, డిసెంబరు 18: కేంద్ర ప్రభుత్వ ఆదాయం, పౌర వ్యవహారాల శాఖ మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ఇట్లా సంతాపం ప్రకటించారు: "డాక్టరు పట్టాభి సీతారామయ్య మరణించారని లోక్ సభలో సభాపతి నిన్న ప్రకటించగా విని చాలా విచారపడ్డాను. బందరు ఆంధ్రజాతీయ కళాశాలలో విద్యార్థిగా ఉన్న రోజులలో నా వారి మేధాశక్తి ప్రభావంలోకి వచ్చాను. నేను వారితో మూడు సార్లు కారాగారవాస శిక్ష అనుభవించాను. ఆరోజులలో మేమిద్దరూ కలసి రాజకీయశాస్త్రం ఆర్థిక శాస్త్రమూ, ఉర్దూ చదివేవాళ్ళము. వారి మరణంతో అనుభవజ్ఞుడైన రాజకీయవేత్తనూ, దేశభక్తుణ్ణీ దేశం కోల్పోయినది. బహుముఖ ప్రజ్ఞావంతుడు పత్రికా సంపాదకుడు, వక్త కారం, బ్యాంకింగ్, భీమా వాణిజ్యం, భారతి సంస్థానాల సమన్వయం లేదా వారికిష్టం. వారిగ్రంథం కాంగ్రెసుచరిత్ర చిరస్థాయిగా నుండుంది. వారిమృతి వ్యక్తిగతంగా నాకు జరిగిన నష్టమని విచారపడుతున్నాను."

తిరుచిరాపల్లి పురపాలకుల సంతాపం

తిరుచిరాపల్లి, డిసెంబరు 18: డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య, పౌరసుందర భారతి గారల మృతికి తిరుచిరాపల్లి పురపాలక సంఘం సంతాపతీర్మానం చేసింది. పురపాలకులు రెండునిమిషాలు మౌనంగా నుండి సభా కార్యక్రమాన్ని పదినిమిషాలు వాయిదా వేశారు.

శ్రీ మాధవరావు అన్వారీ సంతాపం

హైదరాబాదు, డిసెంబరు 18: డాక్టరు పట్టాభి మృతి పట్ల కాంగ్రెస్ మానికి పెద్దనష్టమని హైదరాబాదు కేంద్ర సహకార సంఘం కార్యాలయాన్ని నిన్న సందర్శించిన శ్రీ మాధవరావు అన్వారీ సంతాపం ప్రకటించారు. డాక్టరు పట్టాభిపట్ల గౌరవంగా హైదరాబాదు కేంద్రసహకార సంఘం కార్యాలయాన్ని నిన్న మూసివేశారు.

కాశీ ఆంధ్ర సంఘం సంతాపం

వారణాసి, డిసెంబరు 18 అఖిలభారత కాంగ్రెసు మాజీ అధ్యక్షులు, మద్రాసు ప్రదేశ్ మాజీ గవర్నరు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటించేందుకు కాశీ ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన సభ జరిగింది. ఆచార్య ఎస్. రాజు, జి. ఎస్. రావు గారలు ప్రసంగించారు. సత్యాహింసల సిద్ధాంతం విషయంలో గాంధీజీతోగల వారి సాంఘీభావం అంతటివారు డాక్టరు పట్టాభి అని శ్రీ సూర్యనారాయణరావు జోహారులర్పించారు. శ్రీ ఎమ్. కామరాజు ప్రసంగించిన తరువాత రెండు నిమిషాలు మౌనంగా నుండి సంతాప సానుభూతి తీర్మానం చేశారు.

విజయవాడలో సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 18. హిందూస్థానీ ఎడిటర్సు ఇన్యూరెన్సు కంపెనీ వ్యవస్థాపకుడు డాక్టర్ పట్టాభి మరణానికి సానుభూతి సూచకంగా స్థానికి భీమా కార్యాలయాన్ని నిన్న మధ్యాహ్నం మూసివేశారు.

ఈ భీమా కార్యాలయోద్యోగులు, స్థానికి ఆంధ్రబ్యాంకు ఉద్యోగులు సానుభూతి సూచకంగా ఒకనిమిషం మౌనం వహించి ఒకన్యాశాసనసభ విచారం ప్రకటించింది.

డా॥ పట్టాభిగారి మరణం దేశానికి తీరని లోటని ముఖ్య మంత్రి హరేకృష్ణ మెహతాజీ చెప్పి కీర్తిశేషుని కుటుంబం వారికి సభ్య వారి సంతాపాన్ని అందజేయవలసిందిగా సభాపతిని కోరారు.

సభాపతి పండిట్ నీలకంఠదాసు తమకు 1921 నుండి డాక్టరుగారితో గల పరిచయమును స్మరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జోహార్లు

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయి, శ్రీ రాధాకృష్ణప్పకు ఈ లేఖ వ్రాస్తూ డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి మరణమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రమైన సంతాపం తెలియజేశారు.

"డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి ఆకస్మిక మరణ వార్త మా కెంతో విచారం కలిగించింది. సాంఘిక రాజకీయ రంగాలలో ప్రముఖ కార్యకర్తగా కాంగ్రెసు చరిత్రకారుడుగా డాక్టరు గారి పేరు శాశ్వతముగానిలిచివుంటుంది. వారి మృతి దేశానికి అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప లోటు" అని శ్రీ పాయి తమ లేఖలో తెలియజేశారు

శ్రీ కొండా వెంకటరంగారెడ్డి విచారం

శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు తమ సంతాప సందేశంలో ఇలా చెప్పారు. "పట్టాభిసీతారామయ్యగారు పరమపదించటంవల్ల భారతిస్వాతంత్ర్య పోరాట చరిత్రలో మరొకరిని కోల్పోయాము. వీరి చరిత్ర చాలా పవిత్రమైనది. పవిత్రమైన కాంగ్రెసు చరిత్ర రచించారు. వీరు గొప్ప మేధావి. దేశాభివృద్ధికి అవసరమైన అనేక రంగాలలో అపారమైన అనుభవము కలిగి దేశం కొరకు గొప్పసేవ చేసినవారు వీరు. వీరి మృతివలన దేశమునకు ముఖ్యముగా ఆంధ్రప్రదేశమునకు తీరని నష్టము కలిగినది. భగవంతుడు వీరి ఆత్మకు శాంతి కలిగించుగాక."

ఆంధ్ర వాణిజ్య మండలి మూసివేత

డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి మృతికి సంతాప సూచకముగా మద్రాసులో ఇవాళ ఆంధ్ర వాణిజ్యమండలి కార్యాలయమును మూసివేశారు.

మండలి అధ్యక్షుడు శ్రీ వి. ఎం. వెంకటసుబ్బారావు చెట్టి ఒక ప్రకటన చేస్తూ "డాక్టరుగారి మరణమువలన భారతి రంగం నుండి మరొక మహావ్యక్తి అస్తమించాడ"రని అన్నారు.

"స్వాతంత్ర్య పోరాటంలోను భారతరాష్ట్ర నిర్మాణములోను డాక్టరుగారి సేవ జరిగినదితము, గొప్ప రచయితయే గాక వారికి సర్వ విషయాలు వెల్లడి మీద వుండేవి. అర్థశాస్త్రం రాజకీయ, సాంఘిక, ఆర్థిక రంగాలలో ప్రముఖంగా వుండి దేశప్రజల ప్రశంసలు పొందారు. గాంధీగారికి భావ్యకర్త 'దేశంకోసం త్యాగి అనిపించుకోవటమే గాక దేశస్వాతంత్ర్య అభివృద్ధికి సేవ చేసిన అనేకులు, ఇన్యూరెన్సు కంపెనీలు, ఆర్థిక సంస్థలను ఏర్పాటు చేశారు. ఖ్యాతి మైనవిగా కార్యక్రమం చేశారు డాక్టరుగారు." అని శ్రీ చెట్టి అన్నారు.

ఆర్థిక మంత్రి సంతాపం

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కోసు బ్రహ్మానందరెడ్డి యిలా చెప్పారు: భారత స్వాతంత్ర్య సమరంలో మహారథులే, ఆంధ్రోద్యమ రథసారథులే యాపద్భారతి ఖ్యాతి గాంచిన పట్టాభి సీతారామయ్య గారు ఆ సంగతులలోటు అత్యంత విచారకరం. వారి మేధాసంపద అపూర్వం. వారివితతి నిగుసమానం. అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులుగాను, మధ్యప్రదేశ్ గవర్నరుగాను ఆంధ్రదేశంలో అనేక సంస్థలకు జనకులుగాను, వారు గడించిన కీర్తి ప్రతిష్ఠలు జగద్విఖ్యాతమైనవి. సహకారోద్యమానికి వారు పట్టుగొమ్మ. వారి కుటుంబానికి నా సానుభూతిని వెల్లడిస్తున్నాను.

విద్యామంత్రి

విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఇలా అన్నారు. స్వాతంత్ర్యోద్యమంలో అగ్రేసరుడై ప్రజాసేవలో పలుకరించిన నాయకుడు మనసునుంచి వెళ్లిపోయినాడు వారి ప్రతిని అప్రతిమానం కాంగ్రెసుచరిత్ర రచయితగా, భారతదేశ వాయుకోతి ముఖులలో ఒకరుగా, ఆంధ్రోద్యమ నాయకులుగా వారిసేవ చిరస్మరణీయమైనది. వారి మృతికి నా విచారాన్ని తెలియచేస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతిని వెల్లడిస్తున్నాను."

పరిశ్రమల మంత్రి

కుటీరపరిశ్రమల మంత్రి శ్రీ అనగాని భీమశంతరావు ఇలా చెప్పారు: గాంధీజీ సూత్రాలకు పట్టాభి చక్కని భాష్యకారులు, చరిత్ర కారులుగా, దేశ నాయకులుగా, ఆంధ్రోద్యమ రథసారథిగా వారు దేశానికి చేసిన సేవ అనుపమాన మైనది. వారి మృతికి నా సంతాపాన్ని తెలుపుతూ, వారి కుటుంబానికి నా సానుభూతిని వెల్లడిస్తున్నాను."

శ్రీ నిన్న వెంకటసుబ్బయ్య (శాసనమండలి సభ్యుడు), "వారు నా బాటి ఎందరో పిల్లలకు దారిచూపిన మార్గదర్శి కాంగ్రెసుసంస్థలో దిగి పనిచేయుటకు వారు మాకు ఇచ్చిన ప్రోత్సాహం అనన్య సామాన్యమైనది."

శ్రీ గౌతులచ్చన్న విచారం

"డాక్టరు పట్టాభిగారి మరణంతో మహాత్మాగాంధీ ప్రధాన శిష్య వర్గంలోని మరొకరిని అంతరించారు" అని శ్రీగౌతు లచ్చన్న సంతాపం తెలుపుతూ అన్నారు.

"గాంధీజీ సూత్రాలకు భాష్యకారుడని డాక్టరు పట్టాభి పేరు పొందారు. కాంగ్రెసు చరిత్రకారులు వారు. విరిప్పణములకు నే గాంధీజీసిద్ధాంతాలను జనసామాన్యమం బాగా అర్థం చేసుకోలిగినారు. డాక్టరుగారి మృతి వలన జాతికి గొప్పనష్టం సంభవించింది" అని శ్రీలచ్చన్న చెప్పారు.

విశాఖ జిల్లాకలెక్టరుకు వీడ్కోలు

వాల్తేరు, డిసెం 16: వ్యవసాయ శాఖ కార్యదర్శిగా నియమితులైన జిల్లాకలెక్టరు శ్రీ ఐ. జె. నాయుడుకు నేటి ఉదయం సేవమధ్య వీడ్కోలిచ్చారు. బాలభటులు, పౌరులు, వందనం సమర్పించారు.

అధికారులు పలువురు స్టేషనుకు వచ్చారు. శ్రీ నాయుడు దంపతులను పూలమాలాలంకృతులు జేశారు.

జిల్లాగ్రామోద్యోగుల సంఘం నిన్న సాయంత్రం యలమంచిలిలో వీడ్కోలు విందు చేసింది. శ్రీ కుంటూరు శ్రీహరిరావు అధ్యక్షత వహించారు. కలెక్టరు అమలు జరికించిన అభివృద్ధి పనులకు గ్రామోద్యోగులు తమ హర్షం వెల్లడించారు. శ్రీయుతులు గొడ్డాం సన్యాసిరావు, జె. సూర్యారావు, ప్రసంగించారు.



దహనసంస్కారానికి కొనిపోయేముందు డా॥ పట్టాభి మృతశరీరంపై, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పుష్పమాలిక ఉంచారు.

ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం మూసివేత

డా॥ పట్టాభిసీతారామయ్యగారి మరణమునకు సంతాపసూచకముగా హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయమును మూసివేశారు. కాంగ్రెసు పతాకాలను సగమువరకు దించి ఎగుర వేశారు.

ఒరిస్సా శాసనసభ విచారం

ఇవ్వాళ ఉదయం హైదరాబాదులో డా॥ పట్టాభి సీతారామయ్యగారిమృతికి 2 నిమిషాలు మౌనం వహించి ఒరిస్సా శాసనసభ విచారం ప్రకటించింది.

డా॥ పట్టాభిగారి మరణం దేశానికి తీరని లోటని ముఖ్య మంత్రి హరేకృష్ణ మెహతాజీ చెప్పి కీర్తిశేషుని కుటుంబం వారికి సభ్య వారి సంతాపాన్ని అందజేయవలసిందిగా సభాపతిని కోరారు.

సభాపతి పండిట్ నీలకంఠదాసు తమకు 1921 నుండి డాక్టరుగారితో గల పరిచయమును స్మరించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జోహార్లు

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయి, శ్రీ రాధాకృష్ణప్పకు ఈ లేఖ వ్రాస్తూ డాక్టరు పట్టాభి సీతారామయ్యగారి మరణమునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్రమైన సంతాపం తెలియజేశారు.

"డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి ఆకస్మిక మరణ వార్త మా కెంతో విచారం కలిగించింది. సాంఘిక రాజకీయ రంగాలలో ప్రముఖ కార్యకర్తగా కాంగ్రెసు చరిత్రకారుడుగా డాక్టరుగారి పేరు శాశ్వతముగానిలిచివుంటుంది. వారి మృతి దేశానికి అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు గొప్ప లోటు" అని శ్రీ పాయి తమ లేఖలో తెలియజేశారు

శ్రీ కొండా వెంకటరంగారెడ్డి విచారం

శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు తమ సంతాప సందేశంలో ఇలా చెప్పారు. "పట్టాభిసీతారామయ్యగారు పరమపదించటంవల్ల భారతిస్వాతంత్ర్య పోరాట చరిత్రలో మరొకరిని కోల్పోయాము. వీరి చరిత్ర చాలా పవిత్రమైనది. పవిత్రమైన కాంగ్రెసు చరిత్ర రచించారు. వీరు గొప్ప మేధావి. దేశాభివృద్ధికి అవసరమైన అనేక రంగాలలో అపారమైన అనుభవము కలిగి దేశం కొరకు గొప్పసేవ చేసినవారు వీరు. వీరి మృతివలన దేశమునకు ముఖ్యముగా ఆంధ్రప్రదేశమునకు తీరని నష్టము కలిగినది. భగవంతుడు వీరి ఆత్మకు శాంతి కలిగించుగాక."

ఆంధ్ర వాణిజ్య మండలి మూసివేత

డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి మృతికి సంతాప సూచకముగా మద్రాసులో ఇవాళ ఆంధ్ర వాణిజ్యమండలి కార్యాలయమును మూసివేశారు.

మండలి అధ్యక్షుడు శ్రీ వి. ఎం. వెంకటసుబ్బారావు చెట్టి ఒక ప్రకటన చేస్తూ "డాక్టరుగారి మరణమువలన భారతి రంగం నుండి మరొక మహావ్యక్తి అస్తమించాడ"రని అన్నారు.

"స్వాతంత్ర్య పోరాటంలోను భారతరాష్ట్ర నిర్మాణములోను డాక్టరుగారి సేవ జరిగినదితము, గొప్ప రచయితయే గాక వారికి సర్వ విషయాలు వెల్లడి మీద వుండేవి. అర్థశాస్త్రం రాజకీయ, సాంఘిక, ఆర్థిక రంగాలలో ప్రముఖంగా వుండి దేశప్రజల ప్రశంసలు పొందారు. గాంధీగారికి భావ్యకర్త 'దేశంకోసం త్యాగి అనిపించుకోవటమే గాక దేశస్వాతంత్ర్య అభివృద్ధికి సేవ చేసిన అనేకులు, ఇన్యూరెన్సు కంపెనీలు, ఆర్థిక సంస్థలను ఏర్పాటు చేశారు. ఖ్యాతి మైనవిగా కార్యక్రమం చేశారు డాక్టరుగారు." అని శ్రీ చెట్టి అన్నారు.

చేతిపరిశ్రమల ప్రదర్శన ముగింపు

ఉత్తమ శిల్పకారులకు బహుమతీ పదానం

విజయవాడ, డిసెంబరు 14: ఇక్కడ మ్యూజియంలో గత నేడి నుండి జరుగుతున్న ఐదవ చేతిపరిశ్రమల వారం నిన్నటితో ముగిసింది. ఈ ప్రదర్శనలో పాల్గొన్న హస్తకళా పారిశ్రామికులకు యోగ్యతాపత్రాలను, బహుమతులను శ్రీమతి గోకరాజు సువర్ణమ్మ నిన్న ఇచ్చారు. ఈ సభకు జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ పి. పి. శాస్త్రి అధ్యక్షత వహించారు.

చేతిపరిశ్రమలు, హస్తకళలను సరదాగా అభ్యసించినవారికి ఈ సంవత్సరం అదనంగా రెండు బహుమతులు నిచ్చారు. దీనిలో ప్రథమ బహుమతి సానికి ప్రభుత్వ కళాశాల విద్యార్థి శ్రీ పి. వెంకటేశ్వర్లుకు శివపార్వతుల బొమ్మను రాతిలో చెక్కినందుకు వచ్చింది. చింతగింజతో గ్లాసుమీద రాధాకృష్ణులబొమ్మ వేసినందుకు శ్రీమతి లక్ష్మీనారాయణకు ద్వితీయ బహుమతి లభించింది. ఈ పోటీలలో ఆరుగురు పాల్గొన్నారు. పూర్తిగా పాల్గొన్న వారిలో ప్రథమ బహుమతి తెనాలికి చెందిన సిటీ సోల్ కటింగ్ వర్క్సు కు 'సింహతిలాటం' లభించింది. శ్రీ వెంకటేశ్వర దంతపు పని కంపెనీ (విశాఖపట్టణం) సమూనా పెడకు ఒక బహుమతి. చేపలకొట్టు కలిగిన "టి-పాయ్" తియగా చేసిన శ్రీరంగనాథం మరో బహుమతి పొందాయి

ఈ ప్రదర్శనలో రు 25 వేలు విలువగల చేతి పరిశ్రమవస్తువులు అమ్ముడయ్యాయి. రు 600 జాతీయ పొదుపు పథకానికి నిధిని సేకరించారు.

ఈ పరిశ్రమను జయప్రదం కావడానికి తోడ్పడిన వారికి అసిస్టెంట్ డైరక్టరు శ్రీ లక్కరాజు నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాతి బాల భారతి బృందం వారి నృత్య ప్రదర్శనలు జరిగాయి.

(స్వ. వి.)

తల్లీ బిడల విషాద మరణం

శ్రీకాకుళం, డిసెం 15: సుమారు 30 ఏండ్ల వయస్సుగల స్త్రీ, ఆమె 8 ఏండ్ల కుమార్తె మామూలుగా రాత్రి భోంచేసి పడుకున్నారు. తెల్లవారే సరికి ఇరువురి మృతికళేబరాలు కన్పించాయి

బిగుతుజంచిన ఆహారంలో ఏదయినా విషం కలిసివుండవచ్చని అనుమానం కలిగినందున పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కనిగిరి హాస్టలు భవనాల నిర్మాణం

కందుకూరు, డిసెంబరు 16: శ్రీ వెంకటేశ్వర వెనుకబడినజాతుల బాలుర వసతి గృహానికి సగం నిర్మాణం నిమిత్తం శ్రీ ఎంటా లక్ష్మీనారాయణగారు 1 వేయి విరాళమిచ్చారు. ఇంకొందరు పుర దాతలు వాగ్దానాలు చేశారు. మార్చిలో పని ప్రారంభం కావలదని శ్రీ జి. వెంకటేశ్వర్లు తెలుపుతున్నారు.

ఆదోని మిల్లు కార్మికుల ఉపవాస విరమణ

ఆదోని, డిసెంబరు 16 రాయలసీమ మిల్లు కార్మికుల కోర్కెల సాధనకై సంప్రదాయ, నారాయణరావు. అనే వృద్ధుడు కార్మికులు 8-వ తేదీనుంచి 13 వరకు ఉపవాసం సాగించారు. కోర్కెల విషయమై కార్మికోద్యోగి శ్రీ విశ్వనాథ రెడ్డి, శాసన సభ్యులు శ్రీ హెచ్. రాయలింగారెడ్డి, శ్రీ టి. జి. యల్. సుబ్బయ్య ఇంకుల షా, హనుమంతప్ప గారలతో సంప్రతించారు. కార్మికులకు హామీనిచ్చారు.

తాడేపల్లిగూడెం రజకుల ఇబ్బంది

పంచాయతీ కొన్న సలంలో చెరువు త్రవ్వించాలని విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, డిసెంబరు 18 రజకుల సౌకర్యం నిమిత్తం చెరువు త్రవ్వించేందుకు పంచాయతీబోర్డు కొనుగోలు చేసిన స్థలాన్ని రెంజేట్టుగా వ్యవసాయదారులకు కౌలుగా ఇస్తున్నారు. ఇప్పుడు ఆ పద్ధతి ఆపుజేసి, రజకుల అవసరం గమనించి త్రవ్వకం జరపించాలని పట్టణ రజక జనసేవా సంఘం ఇటీవలపురపాలకులనుఅర్థించింది. సమావేశానికి శ్రీ వె. సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతవహించారు.

శ్రీ పోతునూడి ముసలయ్య సంఘ భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ రాబోయే కొంతమిగులు కోరాల్సిన అవసరాలు వివరించారు సంఘీయులు విద్యార్థులు కావాలని చెప్పారు. భవనం నిర్మించుకున్నందుకు అభినందించారు. అస్పృశ్యులు ప్రసంగిస్తూ కొత్తగా నిర్మించిన భవనంలో వయోజనులకు రాత్రి పాఠశాల ఏర్పాటు చేయాలని సూచించారు. సహకార విక్రయశాలలు కూడా నెలకొల్పవలస

రాష్ట్రమంతటికీ ఒకే రకంగా శిస్తు రెమిషన్

రెవెన్యూమంత్రి వెల్లడి: బకాయిల వసూలులో వత్తిడి వుండదని హామీ

హైదరాబాదు, డిసెంబరు 18: భూమిశిస్తు మినహాయింపు సౌకర్యం మంజూరుచేసే సందర్భంలో రాష్ట్రమంతటా ఒకేఒక రకం నిబంధనలను పాటించే యేర్పాట్లు ప్రభుత్వం చేస్తోంది. ఇవాళ్ళ శాసనసభలో రెవెన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ఈ సంగతి చెప్పారు.

రాష్ట్రంలో కొలమాన పరిస్థితులూ, పంటల పరిస్థితిగురించి శాసనసభలో జరిగిన రెండుగంటల చర్చకు సమాధానంగా పంటలు దెబ్బతిన్న ప్రాంతాలలో భూమిశిస్తు మినహాయింపు తదితర సౌకర్యాల విషయమై ఉత్తరువులనుత్వరలో ప్రభుత్వం ప్రకటిస్తుందని రెవెన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి చెప్పారు.

ఈ చర్చలో 25 మంది పైగా శాసనసభ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వం జారీచేసిన శిస్తు మినహాయింపు, ఇతర సౌకర్యాల ఉత్తరువులను అధికారులు సరిగ్గా అమలు జరపడంలేదని ఆరోపించారు.

చర్చకు స్వతంత్రపార్టీ ప్రతినిధి శ్రీ రాజేశ్వరరావు ముగింపుజేస్తూ వరద ప్రమాదం జరిగి మూడునెలలవుతున్నా, కలెక్టర్ల వద్దనుంచి సహాయకార్యక్రమాల వివరాల నివేదికను ఇంతవరకూ తెప్పించలేకపోయినదని ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు రూ 9 కోట్ల పంట నష్టమై ఆహార ధాన్యాల కొరకట ఎక్కువైనదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఆహార మండలాన్ని యేర్పాటు చేస్తే తప్ప ఆహార ధాన్యాల ధరలను అదుపులో పెట్టడం సాధ్యం కాదన్నారు.

అధికారుల పరస్పర సమర్థన

బకాయిలను వసూలు చెయ్యడంలో అధికారులు ధాష్టీకం చేస్తున్నారనే ఆరోపణలను చర్చకు సమాధానంలో రెవెన్యూమంత్రి ఖండించారు. అధికారులు దుందుడుకుగా ప్రవర్తించిన ఒక్క సందర్భమైనా బుజువుచేయవలసినదిగా సవాలుచేశారు.

శిస్తు బకాయిలను వసూలు చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న యేర్పాటును మంత్రి సమర్థించి ఇట్లా చెప్పారు: "ఈ పదులు ఇబ్బంది పడుతున్నారున్నా, బకాయిలను చెల్లించవలసినదిగా పెద్ద పెద్ద భూస్వాములను ప్రభుత్వం హెచ్చరిస్తున్నందున అధికారుల ధాష్టీకం ఎక్కువైనదనే ఆరోపణలు వినిపిస్తున్నవి. చెల్లించగల తాహతున్న వారి వద్దనుంచి బకాయిలను వసూలు చేయడంలో తప్పేమీలేదు."

మహాజన కార్యక్రమాల విషయమై కలెక్టర్ల వద్దనుంచి వివేదికలు రావడం ఆస్యమైనదనే ఆరోపణ సంగతి ప్రస్తావించి, ప్రభుత్వం శిస్తు మినహాయింపు సౌకర్యం మంజూరుచేసేందుకు వ్యవధి చాలా ఉన్నది కనుక ఈ నివేదికలు ఆలస్యమైనందున రైతులకు ఇబ్బందేమీ జరగదన్నారు రెవెన్యూమంత్రి.

బకాయిల వసూలు

భూమిశిస్తు బకాయిల వసూలు సందర్భంలో ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువును ఉరూలో రెవెన్యూమంత్రి చదివారు. ఇంకా ఇట్లా చెప్పారు: "బకాయిలను వసూలుచేసేప్పుడు, రెవెన్యూశాఖనుంచిగానీ, ఇతర శాఖలనుంచిగానీ రైతులకు ఎంత డబ్బు రావలసి వున్నదీ తెల్పి, అవసరమైన పద్ధతులు చేపట్టవలసినదిగా ఈ ఉత్తరువులలో స్పష్టంగా ఉన్నది. ప్రభుత్వం వద్దనుంచి రైతులకు ఎంత డబ్బు రావలసిందీ తేలేవరకూ ప్రభుత్వానికి రావలసిన బకాయిల వసూలు వాయిదా వెయ్యాలి."

"ప్రజలకు తగినంత రక్షణ ఏర్పాటు చేయాలనే ప్రభుత్వం అభిమతం. బకాయిల వసూలు నెపాన ప్రజలను ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు."

"అక్రమంగా డబ్బు వసూలు చేసినందర్భాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే వెంటనే తగు చర్య తీసుకుంటాం."

"రద్దయిన జాగీర్ దార్ల వద్ద నుంచి రైతులకు రావలసిన మొత్తాలేమైనా ఉంటే, ప్రభుత్వం వద్దనుంచి రైతులు తీసుకోవచ్చు. జాగీర్ దార్ల రద్దు చట్టం 6-వ నిబంధన ప్రకారము ఇదివరకటి జాగీర్ దార్ల ఆస్థులమీద ప్రభుత్వానికి హక్కు రావడమే కాక, వారు చెల్లించవలసిన అప్పులను ప్రభుత్వం చెల్లించాల్సిన బాధ్యతకూడా ఉన్నది. ఏతే జాగీర్ దార్లు వ్యక్తిగతంగా చేసిన అప్పులకు ఈ నిబంధన వర్తించదు."

"వరదల కారణంగానో, వర్షాభావం కారణంగానో, పంటలు దెబ్బతినే ప్రాంతాలకు శిస్తు మినహాయింపు సౌకర్యం ఇచ్చే విషయంలో ఆంధ్ర ప్రాంతంలో ఒకరకం నిబంధనలూ, తెలంగాణాలో మరొకరకం నిబంధనలూ ఇప్పుడు అమలులో ఉన్నవి. మొత్తం రాష్ట్రమంతటికీ ఒకేరకం నిబంధనలను రూపొందించే యేర్పాట్లు ప్రభుత్వం చేసింది."

మంత్రి సమాధానం తరువాత సభను ఉపసభాపతి శ్రీ కొండా లక్ష్మణ్ బాయిదా వేశారు.

అంతకు ముందు ఈచర్చ ప్రారంభంలో రెవెన్యూ మంత్రి చేసిన ప్రకటనలో ఈ కింది వివరాలున్నవి. "శిస్తుబకాయిల వసూలు కట్టుదిట్టంగా జరుగుతుందనే అంచనాతో బడ్జెట్‌లో రెవెన్యూ శాఖనుంచి రు2.5 కోట్ల ఆదాయం చూపించడం జరిగింది. బకాయిల వసూలుకు ప్రత్యేక కృషి జరిపించవలసినదిగా రెవెన్యూబోర్డును ప్రభుత్వం కోరింది. ఇందుకు ప్రత్యేకంగా కొంతమంది ఉద్యోగులను మంజూరుచేయడం కూడా జరిగింది."

శిస్తుబకాయిల వసూల విషయంలో రెవెన్యూబోర్డు ప్రారంభించిన ప్రత్యేకృషి ఫలితాలను కిందటి సంవత్సరం అక్టోబరు, యీ సంవత్సరం సెప్టెంబరు నెలలతో పోల్చితే అంతి సంతృప్తికరమైన పని జరగలేదు. అప్పుల వసూలు విషయంలో కూడా 1958 అక్టోబరులో రు 12.71 లక్షలు వసూలుకాగా, రెవెన్యూబోర్డు ప్రత్యేక కృషి జరిపించినా ఈయేడు అక్టోబరులో రు 10.49 లక్షలుమాత్రమే వసూలయినది. ఈపద్దున రావలసిన రు 8.13 కోట్లతో పోల్చితే వసూలయిన మొత్తం ఎంతో చెప్పుకోతగినది కాదు."

"వాదా వాసలకారణంగా పంటలు పోయినవనీ, బకాయిల వసూలు 1960 జూన్‌దాకా వాయిదా వెయ్యాలనీ పశ్చిమగోదావరిజిల్లా, నెల్లూరుజిల్లా మూర్తీగారుపేట తాలూకా రైతులలో కొలతుమంది వద్దనుంచి విజ్ఞప్తులు వచ్చినవి. ఈవిజ్ఞప్తులను ప్రభుత్వం పరిశీలించింది. ఆయా సందర్భాలను విడివిడిగా పరిశీలించి, వాటి వాటియోగ్యతలనుబట్టి తగునిర్ణయాలు చెయవలసినదిగానూ, నిసలయిన సందర్భాలలో బకాయిల వసూలు విషయంలో అధికారులు అనవసరంగా దాష్టీకం చేయవద్దని ఉత్తర్వులు జారీచేయవలసినదిగను రెవెన్యూబోర్డును ప్రభుత్వం కోరింది."

"బకాయిలు చెల్లించవలసిన వారికి ప్రభుత్వం వద్దనుంచి వ్యాయంగా రావలసిన మొత్తాలను బకాయిలలో పద్దదాట్లు చేయవలసినదిగా రెవెన్యూ అధికారులకు రెవెన్యూబోర్డు ఉత్తరువులు జారీచేసింది. అట్లా పద్దబాలు చేయవలసిన మొత్తం విషయంలో ఒక ఉన్నతాధికారి మంజూరు అవసరమైతే ఆ మొత్తం పోను మిగతా బకాయిని వసూలుచేసి, ఆ తరువాత మంజూరు తెప్పించాలి."

జాగీర్లలో రైతుల కోరికలు

"ఇదివరకటి జాగీర్లలోని రైతులు ముఖ్యంగా రెండు కోరుతున్నారు. తమ చేరువలోని రిత్వారీ ప్రాంతాలలో కంటే తాము చెల్లించవలసిన శిస్తు ఎక్కువగా ఉన్నదనేది వీరి మొదటి విజ్ఞప్తి. జాగీర్దారులు విధించిన శిస్తులలో కొన్ని చట్టవిరుద్ధమైన పద్దులున్నవనేది రెండవ విజ్ఞప్తి."

"ఇదివరకటి జాగీర్లలోని రైతులకు 1359ం ఫసలీలో భూమిశిస్తులో నూటికి రు 12.8-0 మినహాయింపు సౌకర్యం మంజూరైనది. అంటేజాగీర్లు రద్దు అయిన పరుసటి సంవత్సరమే ఈ సౌకర్యం లభించినది. చేరువలోని రిత్వారీ ప్రాంతాలలో కంటే ఎక్కువ శిస్తు అమలులో ఉన్న జాగీర్ ప్రాంతాలలో నూటికి రు 25 మినహాయింపు సౌకర్యం ఇవ్వవచ్చునని, పరిస్థితిని సానుభూతిగా పరిశీలించిన తరువాత, ప్రభుత్వం నిర్ణయించింది. సర్వే, సెటిల్మెంట్ పూర్తి అయి, ఇరుగు పొరుగులో వి రిత్వారీ ప్రాంతాల ప్రకారం భూమిశిస్తును తగ్గించడం జరిగేవరకూ ఈ సౌకర్యం ఉంటుంది."

"ఇదివరకటి జాగీర్లూ, సరిహద్దులకు సంబంధించిన, డి. సి. బి లెఖ్ఖల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, ఇదివరకటి జాగీర్దార్లు చట్టవిరుద్ధంగా విధించిన శిస్తులతాలూకు బకాయిలను రద్దుచేయవలసినదిగా రెవెన్యూబోర్డును ప్రభుత్వం కోరింది."

"1950 కి పూర్వం ఇదివరకటి జాగీర్ల ప్రాంతాలకు సంబంధించిన బకాయిల రద్దుకు సంబంధించిన ఉత్తరువులను ప్రభుత్వం జారీచేసే వరకూ, ఆ బకాయిల వసూలు వాయిదా వేయవలసినదిగా ప్రభుత్వం కోరింది."

"ఇదివరకటి జాగీర్లనుంచి బకాయిలను వసూలుచేసే సందర్భంలో చట్టం ప్రకారం భూమిశిస్తు బకాయిలనూ, తక్కువ బుణాల బకాయిలనూ మాత్రమే వసూలుచెయ్యాలనీ, ఇతర బకాయిలను వసూలుచెయ్యవద్దనీ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు ముఖ్యమైనది."

"ఈ కింది సౌకర్యాలను ప్రభుత్వం యేర్పాటు చేసింది: 1952 ఏప్రిల్ మొదటి తేదీవరకూ వసూలు కావలసిన బకాయిలపై వడ్డీని రద్దు చేయడం మొదటి సౌకర్యం. అయితే ఇదివరకే వడ్డీగా చెల్లించిన మొత్తాన్ను వాపసు ఇస్తారు. 1366 ఫసలీలో రు 100 లోపు శిస్తుచెల్లించే భూములకు 1952 ఏప్రిల్ మొదటి తేదీకి పూర్వం ఇచ్చిన అప్పులన్నింటినీ రద్దు చెయ్యటం రెండవ సౌకర్యం. 1957 జూలై మొదటి తేదీ నాటికి నిలిచిఉండే తక్కువ బుణాల బకాయిలను ఆరు సాలుపరి వాయిదాలలో చెల్లించడానికి అనుమతించడం మూడవ సౌకర్యం. ఇటువంటి బకాయిలను ఆరుకంటే ఎక్కువ సాలుపరి వాయిదాలలో చెల్లించడానికి ఇదివరకే అనుమతి ఇస్తే ఇప్పుడు దానిని మార్చరాదు."

శాసనసభలో ప్రశ్నోత్తరాలు

రాష్ట్రంలో 21 ప్రైవేట్ బ్యాంకులు

రాష్ట్రంలో మొత్తం 21 ప్రైవేట్ బ్యాంకులు ఉన్నవి. వాటితో ప్రభుత్వానికి లావాదేవీలేమీలేవు. రాష్ట్రంలో ప్రభుత్వ లావాదేవీలను స్టేట్ బ్యాంకు తెలంగాణాలో హైదరాబాద్ స్టేట్ బ్యాంకుకూ ఒప్పగించారని శ్రీ జి. రాములుకు ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో జమాబందీ పద్ధతి

రాష్ట్రమంతటా ఒకే ఒకరకం జమాబందీ పద్ధతిని అంటూ జరిపే ప్రతిపాదనలేదని శ్రీ పి. మహేంద్రవాడకు రెవెన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి చెప్పారు.

చిత్తూరు తాలూకాలో బంగారం పాలెం సబ్ తాలూకా యేర్పాటు చేసే ఉద్దేశం ఉన్నదని శ్రీ పి. రాజగోపాల నాయుడికి రెవెన్యూమంత్రి చెప్పారు.

మంజీరానదికి అడ్డకట్ట

హైదరాబాద్, సికింద్రాబాదు జంటనగరాలకు ఇంకా ఎక్కువ నీటిని సప్లయి చేయించడానికి వీలుగా సంగారెడ్డి వద్ద మంజీరానదికి అడ్డకట్ట నిర్మించే అవకాశం ఉన్నదని శ్రీ బసవ మాదయ్యకు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చెప్పారు. అందులో తియారుచేస్తున్నారు కనుక ఎంత ఖర్చయేదీ చెప్పటం సాధ్యం కాదన్నారు.

తాటిచెట్లపై పన్ను

నీరాగీసే తాటిచెట్లపై పన్ను విధించే పద్ధతిని రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టలేదు. 1958-59 లో ఈ పద్దున రు 4,02,899 ప్రభుత్వానికి వచ్చినదని ఎక్సయిజు స్థానిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య. శ్రీ విశ్వేశ్వరరావుకు చెప్పారు.

మరొక ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రంలో ముడిపొగాకు, పొగాకుతో తయారయ్యే వస్తువులపై 1958-59 లో కేంద్ర ఎక్సయిజు పద్దున రు 58,000 వసూలయినదని మంత్రి చెప్పారు.

మదరాసు రుకోణాల చట్టం నిబంధనలూ, 1947 హైదరాబాదు రుకోణాల చట్టం నిబంధనలూ సమన్వయం చేసేందుకు భారత ప్రభుత్వం అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎదురు చూస్తోంది. శ్రీ రాజగోపాల నాయుడుకు సమాధానంగా ఎక్సయిజు మంత్రి ఈ సంగతి చెప్పారు.

మూడవపంచవర్ష ప్రణాళిక కాలంలో మత్స్య సంపదాభివృద్ధికి వినియోగించేందుకు రాష్ట్రంలో కొన్ని బోడబలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనబాగు చేయించదలచినదని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి తిరుపున విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభి రామారావు చెప్పారు.

శ్రీ పశుసంవర్ధక మంత్రి ఇట్లా చెప్పారు: "మత్స్య సంపద పెంపుదలకు ఇచ్చే చెరువులపంటి వాటి అద్దెవల్ల 1957-58 లో రు 4,89,090 = 79, 1958-59 లో రు 4,57,216 = 70 వచ్చినవి. కొలందార్ల పోటీ, బుతుమూవ పరిస్థితులపై ఆధారపడి ఉంటే పంతి కనుక 1959-60 లో ఈ పద్దున ఇంతకంటే ఎక్కువ ఆదాయం వచ్చేదీ లేనిదీ చెప్పే అవకాశంలేదు."

దేవనూరు ప్రాజక్టు పరిశీలన

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఇవాళ శాసనసభలో దర్యాప్తులో ప్రతికూల కూన్యంగా తేలినందున ప్రభుత్వం దేవనూరు ప్రాజక్టును విరమించుకో దలచినట్లు శ్రీ బసవ్వామాదయ్యకు తెలిగు దేశంగు

రామగుండం పంపుల స్టేషను నిర్మాణమువకు ఇంతవరకు రు 2,38, 43,668లు ఖర్చు అయిందని పనిపూర్తి అవటానికి ఇంకా రు 18,52,087 లు కావలసి వుంటుందని శ్రీ చొక్కారావుకు పబ్లిక్ వర్క్సు మంత్రి తెలియజేశారు.

ఎస్. ఎస్. యల్. సి. పరీక్షల

వరుమానం

శ్రీ పెద్దన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ 1957-58 1958-59 సంవత్సరాలలో ఎస్. ఎస్. యల్. సి. పరీక్షల ద్వారా ప్రభుత్వానికగు 9, 49, 600 లు రాబడినదని వచ్చినట్లు మంత్రి తెలియజేశారు.

1959 మార్చి ఎస్. ఎస్. యల్. సి, పరీక్షలలో 38.5% ప్యాసు అయినట్లు మరొక ప్రశ్నకు సమాధానంఇస్తూ మంత్రి తెలియజేశారు. అక్షరాలు సంవత్సరం 28. 8/0 ప్యాసయినారు. 1959 పరీక్షలో ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రాంతంలో 36. 6% శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ప్రాంతంలో 38-3% ప్యాసు అయినారన్నారు.

1959-60 లో తెలంగాణా ప్రాంతంలో హరిజన విద్యార్థులకు ఇచ్చే ఉపకార వేతనాలను తగ్గించలేదని మంత్రి చెప్పారు.

కమ్మరి కొలుములు

పరిశ్రమల మంత్రి శ్రీ ఎ. భగవంతరావు ఇవాళ శాసనసభలో శ్రీ పోతులగున్నయ్యకు శ్రీ కొమరెళ్ళి పశ్చిమ గోదావరి గుంటూరు. కర్నూలు, కడప నెల్లూరు, వరంగల్లు, ఖమ్మంలలో కమ్మరి కొలుములు లేక కేంద్రాలు వున్నాయని చెప్పారు.

ఘనసార నరబలి నేరంలో ముద్దాయిలకు మరణశిక్ష రద్దు

సాక్ష్యం కప్పిపుచ్చినందుకు నలుగురికి 7 ఏళ్లు ఖైదు: హైకోర్టు తీర్పు

హైదరాబాదు, డిసెంబరు 18: ధనలక్ష్మి అనుగ్రహం సంపాదించడంకోసం ముగ్గురు బాలురను బలియిచ్చారనే ఆరోపణపై ఘనసార గ్రామ మునసబు చంగల రామచంద్రరావు నాయుడుకు, అతని ముగ్గురు కుమారులకు, ఒక కుమార్తెకు, కోడలికి విశాఖపట్టణం సెషన్స్ జడ్జి విధించిన మరణ శిక్షలను రద్దు చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి న్యాయమూర్తులు శ్రీయుతులు భీమశంకరం, కృష్ణారావు తీర్పు చెప్పారు. అయితే హత్యకు సంబంధించిన సాక్ష్యం కప్పిపుచ్చిన నేరానికి మొదటి నలుగురు ముద్దాయిలకు (రామచంద్ర నాయుడుకు, అతని ముగ్గురు కుమారులకు) న్యాయమూర్తులు శిక్షాస్మృతి 201 నిబంధన క్రింద 7 సంవత్సరాల కఠినశిక్ష విధించారు. మునసబు కూతురు నారాయణమ్మను, కోడలు రత్నాలమ్మను వెంటనే విడుదల చెయ్యాలని కూడా ఆదేశించారు.

ముద్దాయిలు ఆరుగురు ఘనసార గ్రామ మునసబు కుటుంబంలోనివారు. వీరంతా కలసి కుట్రపన్ని, హత్యలు చేశారని ప్రాసిక్యూషన్ వారి వాదం. మునసబు భార్యకు భవిష్యత్కలలో కనిపించి నరబలికావాలనీ, లేకపోతే తమ పెద్ద కొడుకును చంపుతానని బెదరించిందట. దానితో ముద్దాయిలందరు కుట్రపన్ని, విధులలో ఆడుకుంటున్న ఇద్దరు ఐదు ఏళ్ల వయస్సుగల బాలురను ముగ్గురిని తమ ఇంట్లోకి తీసుకొనివెళ్లి దేవతకు బలి యిచ్చారట. అతిగువాతి శవాలను ఊరు బయట బావిలో పడేశారట. ఈ విషయాలను ముద్దాయిలు గ్రామకరణం వద్ద, పంచాయతీ అధ్యక్షుని వద్ద ఒప్పుకున్నారని కూడా ప్రాసిక్యూషన్ వారు ఆరోపించారు.

ఈ దుర్ఘటనానికి గురియైన ముగ్గురు పిల్లలలో ఇద్దరి శవాలను ముద్దాయిలు గోని సంచీలో పేసి కుక్కుతుండగా చూచానని చెప్పిన వెలుగోటు లక్ష్మీనారాయణ సెషన్సు కోర్టు ప్రధాన సాక్షి.

విశాఖపట్టణం సెషన్సు జడ్జి నేరాన్ని విచారించి, ముద్దాయిలందరూ దోషులేనని నిర్ణయించి మరణశిక్ష విధించారు. ముద్దాయిలు హైకోర్టుకు అప్పీల్ చేసుకున్నారు.

సాక్ష్యాన్ని యథాతథా పరిశీలిస్తూ న్యాయమూర్తులు దీర్ఘమైన తీర్పు ఇచ్చారు. ముద్దాయిలతరఫు న్యాయవాదులు సూచించినట్లుగా, గురుర్మణం పాలైన ముగ్గురుబాలురు ప్రమాదవశాత్తు బావిలోపడి మరణించారని భావించడానికి వీలులేదనీ, వారు హత్యగావింపబడ్డారనీ న్యాయమూర్తులు భావించారు. వైద్యుడు ఇచ్చినపాత్సం ఇతరసాక్ష్యం కూడా ఈ విషయంలో సందేహానికి తావులేకుండా చేసింపన్నారు. అయితే ముద్దాయి లందరిపైనానీ, కొందరిపైనానీ కుట్ర, హత్య నేరాలు ఋజువు అయినట్లు తమకు కనిపించలేదని తెల్పారు. ముద్దాయిల కుటుంబంలోని కొందరు ఈ హత్యలు చేయటం, మిగతావారు ఇందుకు సంబంధించిన సాక్ష్యాన్ని కప్పిపుచ్చటం జరిగి ఉండవచ్చునని, ఇందులో సందేహం ఏమీ లేదనీ చెప్పారు. కేవలం హత్యలకు సంబంధించిన సాక్ష్యాన్ని కప్పిపుచ్చటమైన సాక్ష్యమేమీ లేకపోయినప్పుడు, ముద్దాయిలను, శిక్షాస్మృతి 201 నిబంధన క్రింద హత్యానేరాన్ని కప్పిపుచ్చి నందుకే శిక్షిస్తున్నామన్నారు.

ముద్దాయిలు న్యాయస్థానాలలో కొక పిడిగా కొందరి దగ్గర తమ నేరాలను ఒప్పుకున్నారనే వాదాన్ని న్యాయమూర్తులే తిరస్కరించారు ఇలాంటి కథలను తేలికగా కల్పించవచ్చునని, బలమైన నిదర్శనాలు లేనిదే వీటిని అంగీకరించే వీలులేదనీ తెల్పారు. ముద్దాయిలుగా పేర్కొనబడిన ఇద్దరు స్త్రీలను కూర్చి ప్రస్తావించి, కుటుంబంలోని ఇతరులు చేస్తున్న పనిని వీరు నిస్సహాయులుగా ఉండే గమనించి ఉండవచ్చునని, వీరు ఏ నేరం చేసినట్లు నిర్ణయించేవిలు లేదని న్యాయమూర్తులు భావించారు. పర్యవసానంగా వీరిద్దరిని విడుదల చేయవలసిందిగా ఉత్తరువులు జారీచేశారు.

ముద్దాయిల తరఫున శ్రీయుతులు ఎ రామారావు, ఎ. సత్యనారాయణ రావు, ఎ. వి. ఆర్. మూర్తి, ఎ. శ్రీరామ సంతులు వాదించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ తరఫున శ్రీ పి. హెచ్. జె. జగన్నాథరావు వాదించారు.

వెనకబడ్డవారికి మరో మంత్రిపదవి

పశ్చిమ గోదావరి జిల్లా మహాసభ విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, డిసెంబరు 16: రాష్ట్ర జనాభాలో దాదాపు మూడవవంతు వరకూ ఉన్న హరిజనులూ, గిరిజనులూ, ఇతర వెనుకపడిన తరగతుల ప్రతినిధిగా మరొకరిని మంత్రిగా నియమించవలసినదిగా ప్రభుత్వానికి పశ్చిమగోదావరిజిల్లా హరిజన, గిరిజన, కైస్తవ, ముస్లిమ్, తదితర వెనుకపడిన తరగతుల సంఘ స్వాధ్యక్షుడు పరామర్శించి విజ్ఞప్తి చేసింది. శ్రీ జి. కృపాదానం అధ్యక్షతన జరిగిన సమావేశం ఈ తీర్మానాన్ని ఆమోదించింది. దాదాపు 100 మంది ప్రతినిధులూ, కార్యకర్తలూ వచ్చారు.

సభను శ్రీ జి. వెంకటరెడ్డి ప్రారంభించారు. సంఘాన్ని జిల్లాపరిషత్సభ్యుడు శ్రీ పి. వి. నరసింగరావు పరిచయం చేశారు. సంఘాన్ని జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ వెంకటరావు, ఖమ్మంజిల్లాపట్ల ముఖ్యమంత్రి చూపిన శ్రద్ధాసక్తులు వివరించారు. వివిధ కాంగ్రెసు సంఘాలు, ప్రజా సంస్థల స్వాగత పత్రాలకు కృతజ్ఞత నెల్లడిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఇలా ప్రసంగించారు:

"దేశప్రజ అంటే బస్తీలవారేగాదు. దేశమంతా పల్లెలలోనే వున్నది. పేదబస్తీలలోనే అన్ని సౌకర్యాలు అమర్చుతున్నారు. మన్యప్రజలు ఎంతో వెనకబడి వున్నారు. దేశానికి అహారం పెట్టే రైతుకు తాగునీరైనా మంచిది సరఫరా చేయలేమా అనిపిస్తుంది. ఆదిలాబాద్ జిల్లాలో తాలూకా కేంద్రాలకుకూడా రహదారి సౌకర్యం లేదు. విద్యుచ్ఛక్తి అంటేనే తెలియదు. జిల్లా కేంద్రాలలోనే కొన్నిచోట్ల విద్యుచ్ఛక్తి, నీటి సరఫరా లేవు. అస్పత్రులు లేవు."

"ఉపన్యాసాలలో ఆకలి మంటలు చల్లార్చలేము. తృప్తిగా భోంచేసినోళ్ళకి ఆకలి గురించి ఎంతయినా ఉపన్యసించవచ్చు. ఉత్పత్తి పెరిగినా పంపిణీ అందరికీ జరగాలి. ఇదే కాంగ్రెసుధ్యేయం. కనీస అవసరాలు, సౌకర్యాలు ఉంటే అదేచాలు. బ్రహ్మాండమైన ప్రాజెక్టులు అందుకే తలపెట్టాం. వాటంపాడు నిర్మాణంతో ఖమ్మంవరకూ నీళ్ళు అవుతోంది. బహుశః గోదావరి నీరు విజయవాడవద్ద కృష్ణలోకలిసేవరకూ రావచ్చు. నాగార్జునసాగరం పూర్తయితే కేరళ వంటి 10 రాష్ట్రాలను ఆదుకోగలం."

"మరో పదేళ్ళ తీవ్రంగా అభివృద్ధి కృషిసాగితే గాని మనం శక్తిమంతులం కాలేం. చదువు, సంస్కారం, అభివృద్ధి చెందుతున్నాయి. పాలుగానీ, కోళ్ళలో మనకు ఇంజనీర్లు, వైద్యుల, కొరత ఉంటూ ఉంటుంది."

స్వతంత్రపార్టీని, కమ్యూనిస్టుల జేజిద్రోహకర విధానాన్ని, నిశితంగా విమర్శించారు. జనవరి 15 నుంచి తాము ముఖ్య మంత్రిగా ఉండజాలమనిస్పష్టం చేశారు.

పి. ఎస్. సెన్సస్ బ్లాక్ పనికి శ్రీ సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. పశుప్రదర్శన పోటీలో నెగ్గిన రైతులకు బహుమతులు పంచారు.

హోమియో వైద్యుల విజ్ఞప్తి

కాకినాడ, డిసెంబరు 12: ఇటీవల పట్టణ హోమియో సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. హోమియో పరీక్షలకు ప్రాక్టీసు కాలపరిమితిలో మిమిత్తము లేకుండా, 40 సంవత్సరాలలోపు వయస్సుగల హోమియో వైద్యులందరూ కూర్చునే అవకాశ మీయవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ, తీర్మానించారు. శ్రేయోభిలాషులు సూర్యారావు, లంక లక్ష్మీనరసింహారావు, పి. రాజగోపాలరావు సభలో ప్రసంగించారు. సంఘ కార్యదర్శి, శ్రీ సర్వేశ్వర శర్మ వందన సమర్పణ చేశారు.

అద్దె కంట్రోలు చట్టానికి సవరణ

బిల్లుకు శాసనపరిషత్తు ఆమోదం

హైదరాబాదు, డిసెంబరు 17: ఇళ్ల అద్దెను కంట్రోలు చేయడానికి, అద్దెకున్నవారిని నిష్కాలుకంగా ఖాళీ చేయించడాన్ని నిరోధించడానికి సంబంధించిన చట్టాన్ని సవరించి, మరింతకట్టుదిట్టంగా చేసేందుకు పరిశీలక సంఘం నివేదించిన బిల్లును నేడు శాసనపరిషత్తు స్వల్పచర్చ అనంతరం ఆమోదించింది.

ఇతర విషయాలలోపాటు, ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణాలలో అమలు యందున్న మద్రాసు, తెలంగాణా అద్దెకంట్రోలు చట్టాలను సమన్వయ పరచడం ఈ బిల్లు ఆశయం.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈబిల్లును ఉభయసభలసంయుక్త పరిశీలక సంఘం క్షుణ్ణంగా పరిశీలించిందనీ, చట్టాన్ని అమలుచేయడంలో ఏమైనా లోపాలుకనిపిస్తే అనుభవాన్ని బట్టి సవరించుకోవచ్చునని తెల్పారు.

జాతీయ ప్రాముఖ్యం కలదికాక, ఇతరమైన ప్రాచీన, చారిత్రాత్మక కట్టడాలను భద్రపరిచేందుకుగాను మరొక బిల్లును కూడా సభవారు ఆమోదించారు. శాసనసభ ఇదివరకే ఆమోదించిన ఈ బిల్లును విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ప్రతిపాదిస్తూ, రాజ్యాంగాన్ని అనుసరించి జాతీయ ప్రాముఖ్యం గల కట్టడాలను పరిరక్షించ వలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం పైనే ఉన్నదనీ, అంతికంటే తక్కువ ప్రాముఖ్యంగల కట్టడాలను రాష్ట్ర ప్రభుత్వాలు భద్రపరచవలసి ఉన్నదనీ తెల్పారు. మాజీ ఆంధ్ర రాష్ట్రంలో పురాతత్వశాఖ అంటూలేదనీ, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత హైదరాబాదులోని పురాతత్వ శాఖ డైరెక్టరే రాష్ట్రమంతటికీ అధికారిగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించదనీ, రాష్ట్రాన్ని కంతటికీ పరిధిచేట్టుగా కొత్తశాసనం చేయడమే బిల్లు ఉద్దేశ్యమనీ ఆయన వివరించారు.

మూడేళ్లలో కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ పూర్తి

ప్రభుత్వ కృషి: ముఖ్యమంత్రి వివరణ

10 వేల మందికి పని దొరికే అవకాశం

ఖమ్మంపెట్టు, డిసెంబరు 17: కొత్తగూడెంవద్ద ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం మూడేళ్ళలో పూర్తిచేసి ఉత్పత్తి ప్రారంభమయ్యేట్లు చూడాలని ప్రభుత్వం గట్టిగా ఉద్దేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గతరాత్రి ముధిరలో జరిగిన బహిరంగసభలో చెప్పారు. ఫ్యాక్టరీ నిర్మాణానికి రు 30 కోట్లు ఖర్చవుతుందని 8 వ. మై. వైశాఖ్యంగల స్థలంలో నిర్మాణం జరుగుతుందని, దానివల్ల 10 వేల మందికి పనులు దొరకడమేగాక లక్షలకొద్దీ ఎరువులు కూడా పరిధరా కాగలవని తెలియజేశారు. ఆంధ్రప్రజలు ఈ ప్రయత్నానికి అన్ని విధాలా సహకరించాలని విజ్ఞప్తిచేశారు.

జిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షత వహించిన ఈసభకు మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షతవహించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వెంకటరావు, ఖమ్మంజిల్లాపట్ల ముఖ్యమంత్రి చూపిన శ్రద్ధాసక్తులు వివరించారు. వివిధ కాంగ్రెసు సంఘాలు, ప్రజా సంస్థల స్వాగత పత్రాలకు కృతజ్ఞత నెల్లడిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఇలా ప్రసంగించారు:

"దేశప్రజ అంటే బస్తీలవారేగాదు. దేశమంతా పల్లెలలోనే వున్నది. పేదబస్తీలలోనే అన్ని సౌకర్యాలు అమర్చుతున్నారు. మన్యప్రజలు ఎంతో వెనకబడి వున్నారు. దేశానికి

ఆహారం అంటేనే భయమా మీకు?

హ్యాలెట్స్ మిక్చర్

భోజనం తరువాత కల్గే అన్ని రకాల జఠరాయాసాలకు చిరమైన నివారణ కల్గించును.

ఏ. కె. హ్యాలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

86/A వయనిధున్న నాయక్ స్ట్రీటు, మద్రాసు-3

CJH-834

భారత జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గౌరవార్థం ప్రముఖులు మద్రాసులో ఉడ్‌లాండ్స్ హోటల్‌లో (డిసెంబరు 18 న) విందు చేశారు. అభినందనలకు సమాధానమిస్తూ ప్రసంగిస్తున్న శ్రీ సంజీవరెడ్డి. సరసన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్, శ్రీ పి. సూర్యనారాయణ, పార్లమెంటు సభ్యుడు శ్రీ మోటూరి సత్యనారాయణ.

ASP/HC/158

మిక్కిలి దృఢమైన ఫ్రేము
• పైన వంగిన హాండిల్ బార్
• సక్రమమైన చెయిన్ వీల్
• విగనిగలాడే రిమ్ములు

తయారు చేయువారు:
హింద్ సైకిల్స్ లిమిటెడ్
250 వర్క్స్. బొంబాయి 18.

మద్రాసు కోసం సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు. ఓరియంట్ డిస్ట్రిబ్యూటర్స్,
26, ఎఱ్ఱబాలు చెట్టి వీధి. మద్రాసు-1.

ప్రదర్శనాల ప్రయోజనం

కళాకారులకు శ్రీ సంజీవరెడ్డి సలహా

మద్రాసు, డిసెంబరు 20: "ప్రదర్శనముల ఆవశ్యకతనుగూర్చి చెప్పవలసిన రోజులు పోయాయి. ప్రదర్శనములవలన పోటీ పెరుగుతుంది. తత్ఫలితముగా రకాలు, వాణ్యత ఎక్కువ అవుతాయి. సంస్థినిగ్రహించి చెడునువిస్మరించుటకు కూడా ఈ ప్రదర్శనలు ఉపయోగిస్తాయి" అని శ్రీ నీలం సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నిన్న సాయంత్రం తేనాంపేట కాంగ్రెసు మైదానంలో తమిళనాడు కాంగ్రెసు వారు ఏలా నిర్వహించే అఖిలభారతి ఖాదీ, స్వదేశీ పరిశ్రమల ప్రదర్శనము నకు ప్రారంభోత్సవం జరిపారు. ముఖ్యమంత్రి శ్రీ కామరాజు, తదితర కాంగ్రెసు నాయకులు ఈ వుత్సవంలో పాల్గొన్నారు.

ప్రారంభానంతరం ప్రదర్శన సంఘం కార్యదర్శి శ్రీ సి. ఆర్. రామస్వామి శుభసందేశములను వినిపించి, నివేదికను సమర్పించారు. రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు డాక్టరు రాధాకృష్ణన్, ప్రధాని మంత్రి శ్రీ నెహ్రూ, మద్రాసు గవర్నరు బిష్ణురాం మేధీ సందేశాలు పంపారు.

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. వి. అలగేసన్ అధ్యక్షోపన్యాసంలో ఇల్లా చెప్పారు: "తమిళనాడు కళాకారుల నైపుణ్యము లోకానికి తెలియజేసే నిమిత్తము ఈ ప్రదర్శనము ఏర్పాటు అయింది. ప్రదర్శనముల యొక్క ప్రయోజనాలను గూర్చి విశేషం చెప్పన పనరం లేదు. ఈ సంవత్సరం ప్రదర్శనమును శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభిస్తున్నారు. శ్రీ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రియేగాక మన శ్రీ కామరాజు వారు సోదరులువలె వుంటారు. శ్రీ రెడ్డి గారివలన మన రాష్ట్రమునకు ఆంధ్రప్రదేశ్ కు సన్నిహితత్వము ఎక్కువ అయింది. ఇటువంటి శ్రేయోభిలాషి ఈ ప్రదర్శనమును ప్రారంభించటం మన అదృష్టం" అన్నారు.

ప్రదర్శనమును ప్రారంభించిన తరువాత శ్రీ సంజీవరెడ్డి ఇలా చెప్పారు: "మరల ఇక్కడికి రావటం చాలా సంతోషముగా వుంది. మూడు నాలుగేండ్లుగా ఈ ప్రదర్శనమును చూడటం పడటంలేదు. నాకు ఇక్కడికివచ్చే అవకాశం కలిగించినందుకు శ్రీయుతులు కామరాజు, అలగేసన్ రామస్వామిగార్లకు కృతజ్ఞతి తెలుపుతున్నాను.

ప్రదర్శనల ఆవశ్యకతను గూర్చి ఆలోచించవలసిన రోజులు పోయాయి ప్రదర్శనములు జరగటం అవసరం. ప్రజాస్వామ్యంలోవాని ఆవశ్యకత పరిహెచ్చు. కాంగ్రెసువారు చాలాకాలమునుంచి ప్రదర్శనములను నిర్వహిస్తూవున్నారు. లక్షలకొలది జనంవచ్చి ప్రదర్శనములను చూస్తూవుంటారు ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రదర్శించటం అవసరం. ప్రదర్శనముల వలన పాటీపడి మంచి వస్తువును తయారుచేసే అవకాశము లభిస్తుంది. ప్రతివారు ప్రతి ప్రాజక్టు వల్లి చూడలేరు. ఇల్లాంటి ప్రదర్శనముల ద్వారా ప్రభుత్వాలు ఏమి చేస్తున్నది ప్రాజక్టులలో ఎల్లా పని జరుగుతున్నది గమనించుటకు ప్రజలకు మంచిఅవకాశం లభిస్తుంది.

శ్రీ అలగేసన్ నేను కామరాజు సోదరులమని అన్నారు. నన్ను ఒకరు మా ఇద్దరని కవలలుగానే అభివర్ణించారు. శ్రీయుతులు కామరాజు, భక్తవత్సలం, సుబ్రహ్మణ్యం, అలగేసన్‌లతో కలిసి వుండటం నాకెంతో సంతోషముగా వుంటుంది. మేమంతా అనేక సంవత్సరాలు జైళ్ళలో కలిసివున్నాము. వారు తెమిళము మాట్లాడటం విచ్చు. వారు గురువు శ్రీ రాజాజీ. అప్పుడు వేర్పుకున్న తమిళము వారు తిరువాతి మద్రాసులో మంత్రిగా వుండగా ఉపయోగించింది. విరిందరితో కల సంబంధం ఒకవాటితో, కొద్ది సంవత్సరాలలో పోయేదికాదు. ఎవరి లోపాలను వారు తెలుసుకొని వ్యవహరిస్తే సన్నిహితత్వము ఏర్పడుతుంది. ఇవాళ మేము అధికారంలో వున్నా, కాకున్నా, నేను కాంగ్రెసువారము. ప్రతి కాంగ్రెసువాడికి కాంగ్రెసు అధ్యక్షుడు కావటము గర్వతో సమానమైన పంక్తి. కాంగ్రెసు ఇల్లా ప్రదర్శనములు ఏర్పాటుచేయటం చాలా బాగుంది. ఇంతవరకు కామరాజుతో మంత్రిగా సన్నిహితంగా వుండి పనిచేస్తున్నాను. ఇక రాబోయే అలగేసన్‌తో కలిసి పనిచేయబోతున్నాను" అన్నారు.

శ్రీ కె. రాజారాం వందనము లర్పించారు.

కృష్ణా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు

నూతన డైరక్టర్ల ఎన్నిక

గుడివాడ, డిసెంబరు 18: కృష్ణా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సర్వసభ్య సమావేశం శ్రీ పోలవరపు వాగీశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ప్రారంభంలో శ్రీ పట్టాభి మృతికి సంతాపం వెలిబుచ్చారు. నూతన డైరెక్టర్ల ఎన్నిక జరిగింది.

భోగాది మాణిక్యలరావు ఉడుపు గంటి పరమేశ్వరరావు, విన్నకోట వెంకటస్వామినాయుడు, కొనగళ్ల సీతారామయ్య, విరపనేని బసవయ్య చౌదరి, అడుసుమిల్లి వీరభద్రయ్య, మూగంటి వెంకట రామదాసు, ఎర్నేని వెంకటేశ్వరరావు, పన్నిగంటి పమిడేశ్వరరావు, కమ్మెల అప్పారావు, ఎర్ర రామసుందరరావు, వేగిన శివసత్యనారాయణరాజు, జక్కా నాగేశ్వరరావు, పోలవరపు వాగీశ్వరరావు, చిలుకూరి అప్పారావు, కొల్లిపర వెంకటసూర్యనారాయణమూర్తి, కోట రామప్రభాకరం, కొలిపల్లి లక్ష్మయ్య నాయుడు, మదాల రంగనాయకులు, పురాణపు రామకృష్ణశాస్త్రి, కోకా నరసింహారావు, కటూరి అచ్చయ్యగారలు.

డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ సి. వైకుంఠరావు, శ్రీ యస్. శ్రీధరనాయుడు, శ్రీ కొక్కిలేటి వెంకటేశ్వరరావు, ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

మద్రాసు, డిసెంబరు 19: నాకా దళాధిపతి వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారి ఇవాళ ఇక్కడికి వచ్చారు. శ్రీ కటారి ఇక్కడవుండే అయిదురోజుల్లో తిరుపతి వెళ్ళి డిసెంబరు 21 తేదీన కళాశాలల విద్యార్థి సైనిక దళాలను, యన్. సి. సి. దళాలను తనిఖీచేసి మద్రాసుకు తిరిగివస్తారు. 24 న తేదీన బయలుదేరి వెడతారు.

గుజరాత్ రాజధాని నిర్మాణానికి 10 కోట్లు

బొంబాయి ఉమ్మడి నిధినుంచి కేటాయింపు: కాంగ్రెస్ తీర్మానం

10 ఏళ్ల వరకు బడ్జెట్టు లోటు భర్తీబాధ్యత మహారాష్ట్రానికి అప్పగింత

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ఇప్పటి బృహత్తర బొంబాయి రాష్ట్రాన్ని, మరాఠీ భాషారాష్ట్రం (బొంబాయిరాష్ట్రం) గుజరాతీ భాషారాష్ట్రం అనే రెండు విభాగాలు చేయాలనే ప్రతిపాదనకు తాము అంగీకరించినట్టు కాంగ్రెస్ కార్యవర్గం నేడు ప్రకటించింది. విదర్భకు ప్రత్యేకరాష్ట్రం కావాలనే వాదనను నిరాకరించింది.

ఇందుకు సంబంధించిన తీర్మానం డిసెంబరు నాల్గవ తేదీన కాంగ్రెస్ కార్యవర్గం చేసింది. అయితే ఈ తీర్మానంలోని కార్యాచరణ భాగానికి సంబంధించిన కొన్ని ఏర్పాట్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిచేసే వరకు అధికార రీత్యా ఈ తీర్మానం ప్రకటించకుండా వుంచారు.

బొంబాయిరాష్ట్ర విభజనకు సంబంధించిన అధికార తీర్మానానికి అనుబంధంగా ఆర్థిక, పరిపాలనా, ప్రాదేశిక సమస్యలకు సంబంధించిన వివరాలను కూడా కాంగ్రెస్ కార్యవర్గం చర్చించింది. పండిట్ పంత్ అధ్యక్షతను కాంగ్రెస్ కార్యవర్గం నియమించిన ఉపసంఘం చేసిన సిఫారసులు ప్రకారం వున్న ఈ వివరాలు సారాంశమిది.

ఉమ్మడి బొంబాయి ప్రభుత్వం ఆస్తులు అప్పులు విభజించక పూర్వం ఉమ్మడి కోశానుంచి పదికోట్ల రూపాయలను ప్రత్యేకించి గుజరాత్ కొత్త రాజధాని నిర్మాణానికి కేటాయించాలి.

ఆస్తులు-అప్పులు విభజన తాత్కాలికంగా, జనాభా ప్రాతిపదికపై జరగాలి చివరకు 1956 నాటి రాష్ట్రాలు పునర్మిశ్రమణ చట్టంలోని నిబంధనలప్రకారం లేదా ఉభయులు అందులో చేసుకొనగల మార్పుల ప్రకారం ఇందుకు సంబంధించిన జమా ఖర్చులు సిద్ధపరచుకోవాలి.

కొత్త గుజరాత్ రాష్ట్రానికి పాలీన బడ్జెట్టులోటు కొంతి వుంటుంది: దీనిని మొదటి ఆరుసంవత్సరాలు బొంబాయి రాష్ట్రం భర్తీచేయాలి. ఆతరువాతి నాలుగు సంవత్సరాలు నూటికి 20 వంతులు తగ్గించుకుంటూపోయే పద్ధతిని అనుసరించాలి.

బొంబాయినగరం ఉమ్మడి లక్షణాలను కొనాడాలి. మైనారిటీ వర్గాలకు రక్షణ వుండాలి. నగరం అభివృద్ధికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపించాలి.

డాంగ్స్ జిల్లాసుజరాత్ రాష్ట్రంలో చేరాలి. బలసార్-డాంగ్స్ ప్రాంతం బొంబాయి రాష్ట్రంలో వుండాలి. పల్చను ఖండేష్‌లోని నీవపూర్ తాలూకా, దానికి అనుకొని వున్న మరి అయిదు తాలూకాలు బొంబాయిరాష్ట్రానికి కావాలి.

విదర్భకు ప్రత్యేకరాష్ట్రం అవసరం లేదు. అది కొత్త బొంబాయిరాష్ట్రంలో వుండాలి. ఇది అటు విదర్భకు, ఇటు బొంబాయికికూడా లాభదాయకం కావలదు. అయితే విదర్భప్రాంతానికి, నాగపూర్ నగరానికి అవసరమైన రక్షణ ఏర్పాట్లు జరగాలి.

ఇలాంటి సూచనలతో కాంగ్రెస్ కార్యవర్గం చేసిన తీర్మానాన్ని "అవసరమైన కార్యలు తీసుకొనడానికి" గాను బొంబాయి రాష్ట్రప్రభుత్వానికి, భారత ప్రభుత్వానికి ముందుగా పంపించారు.

దీనిప్రకారం బొంబాయి ప్రభుత్వం త్వరలో రాష్ట్ర విభజన తీర్మానం చేస్తుంది, ఆమోదానికిగాను శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవలదట.

అతిత్వరలో రాష్ట్ర విభజన బిల్లును కేంద్రప్రభుత్వం వచ్చే పార్లమెంటు సమావేశాలలో ప్రతిపాదిస్తుంది. 1960 ఏప్రిల్ నాటికి రెండు కొత్తరాష్ట్రాల అవతరణ జరుగుతుంది.

ఈలోగా ఆస్తులు-అప్పులు. ఉద్యోగులు విభజన ఏర్పాట్లకు అనువుగా అధికారులతో రెండు ఉపసంఘాలను బొంబాయిలో ఏర్పాటు చేశారు.

ఆస్తి అప్పుల పంపిణీకి ఉపసంఘం ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబరు 18:—బొంబాయి రాష్ట్ర విభజనను గురించిన కాంగ్రెసు తీర్మానం, అధికార రీత్యా. ఇప్పుడు భారత దేశీయుల వ్యవహారాల శాఖకు అందింది. ఉభయ రాష్ట్రాల మధ్య ఆస్తిఅప్పుల పంపిణీకి సిఫార్సులు చేయటం కోసం, భారతి స్టేట్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ భట్టాచార్య అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటైంది. బొంబాయిలోని ఉన్నతాధికారులు సిబ్బంది పంపిణీకి సంబంధించిన వ్యవహారాన్ని చూస్తున్నారు. కొత్త రాష్ట్రాలు 1960 ఏప్రిల్ 1-వ తేదీన అవతరిస్తాయి.

ఆసియాఫ్రికా న్యాయ సలహా సంఘం

ఢిల్లీలో తృతీయ వార్షికోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబరు 17: ఆఫ్రికా ఆసియా రాజ్యాల న్యాయ సలహా సంఘం తృతీయ వార్షికోత్సవం నేడు ఇక్కడజరిగింది. అధికారులతోపాటు ఆఫ్రికా ఆసియా రాజ్యాలు ఏర్పాటు చేసుకున్న సంస్థ ప్రస్తుతం ఇది ఒక్కటే.

ఉత్సవానికి నగరంలోని ఆఫ్రికా, ఆసియా రాజ్యాల రాయబారులు, భారత ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

న్యాయశాఖా మంత్రి శ్రీ అశోక్ కె. సేన్ ఉత్సవంలో పాల్గొన్న అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ. సంస్థ ప్రాముఖ్యాన్ని తెల్పారు. ఈ సంఘం న్యాయశాస్త్ర కోవిదులతో కూడిన ఉన్నతాధికారుల సలహా సంఘమే అయినప్పటికి ఆసియా, ఆఫ్రికా రాజ్యాలమధ్య సహకారానికి దోహదకారిగా ఉన్నదన్నారు.

ఆసియా, ఆఫ్రికా రాజ్యాల న్యాయ సలహాసంఘం తృతీయ సమావేశం 1960 జనవరి 20 వ తేదీనుంచి ఫిబ్రవరి 8 వ తేదీ వరకు కొలంబోలో జరుగుతుంది. బర్మా, సీలోన్, భారత దేశం, ఇండోనీషియా, ఇరాక్, జపాన్, పాకిస్తాన్, సుడాన్ అరబ్ రిపబ్లిక్ దేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఆఫ్ఘనిస్తాన్, ఘానా, ఇరాన్ దేశాలు పరిశీలకులుగా సంపూర్తి యి.

ఎప్పుడూ ఒక క్యాప్‌స్టన్ అందుబాటులో ఉంచుకోండి!

మీ రెక్కడున్నా, ఏమిచేస్తున్నా—
ఎప్పుడూ ఒక క్యాప్‌స్టన్ అందుబాటులో ఉంచుకొని, ఎంతో హాయిగా కాల్చండి.

విల్స్ క్యాప్‌స్టన్‌ను కొనండి.
అవి అత్యుత్తమముగా తయారుచేయబడినవి.

ఏ ఇంపీరియల్ టొబాకో కం. ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి ప్రకటన

CLP/3301



భారతదేశపు క్రమ అభివృద్ధికి ఎంతో అవసరమైన

ఎసిసి సిమెంట్

ఇళ్లు • కార్ఖానాలు • ఆస్పత్రులు • స్కూళ్లు మొదలైనవి కట్టుటలో సహకరిస్తుంది...

మీకు కావలసిన సిమెంటును ఏ ఎసిసి స్టాకిస్టువద్దైనా కొనండి. లేక ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 66-ఎ, రాఘవరెడ్డి రోడ్, సికింద్రాబాదు ఎడ్రసును సంప్రదించండి.

నిర్మాణపు పనులకు సంబంధించిన ఏ ప్రత్యేక విషయములోనైనా ఉచిత పారిభాషిక సలహాకు ది కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, 9, మౌంట్ రోడ్, మద్రాసుకు వ్రాయండి

ఎసిసి

—స్వాతంత్ర్య ఉద్యమపు కృషి ఫలితము

ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్

ది సిమెంట్ మార్కెటింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి 1

* కంట్రోలు ధరకు కావలసినంత లభిస్తోంది!

మీ బిడ్డ కోరుకొనేది

స్పెన్సర్స్ గ్రైప్ సిరప్

చంటిపిల్లలకు కలిగే
కడుపు జబ్బులకన్నింటికి శ్రేయస్కరము.

ఆంధ్రరాష్ట్రమునకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు స్వతంత్ర ఏజెన్సీస్,
రామవిహార్, హనుమాన్ పేట, విజయవాడ-2.

SC-15-SA

Printed and Published for Nageswara Rao Estates Private [illegible] by Radhakrishna at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty St. Madras-1. Editor: S. Sambha Prasad. Phone: Madras 2544 & 21747; Hyderabad 5703.